# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 12, మార్చి 2026 | 16 పేజీలు




2వ పేజీలో...

## మార్కులు కేవలం అంకెలే

**విద్యతోపాటు నైపుణ్యం తప్పనిసరి**

**విద్యార్థులు ఆలోచించి నిర్ణయాలు తీసుకోండి**

**విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా**

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:

---

# శాశ్వత పరిష్కారం తీసుకోస్తాం

## మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త**

**కరీంనగర్ పట్టణంలో డంపింగ్ యార్డు సమస్య ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని, శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, పలువురు కార్పొరేటర్లతో కలిసి కరీంనగర్ డంపింగ్ యార్డును సందర్శించారు. ఈ సందర్భంగా డంపు యార్డులో జరుగుతున్న బయోమైనింగ్ ప్రక్రియను మంత్రి పరిశీలించి యంత్రాల పనితీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.**

ప్రస్తుతం పేరుకుపోయిన చెత్త పరిమాణం, ప్రక్షాళన చర్యలపై కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ నుంచి వివరాలు సేకరించారు. డంపుయార్డులో పేరుకుపోయిన చెత్తను త్వరితగతిన తొలగించి స్థానిక ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నగరాల్లో చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ ప్రధాన సమస్యగా మారిందన్నారు.

కరీంనగర్ డంపుయార్డు సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని,సమస్య పరిష్కారానికి ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు.ప్రస్తుతం సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయిందని, దీనిని పూర్తిగా ప్రాసెస్ చేయడానికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కార్పోరేటర్ టేల భూమయ్య, అధికారులు పాల్గొన్నారు.

2వ పేజీలో...

---



2 లో..

# 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలి**

**ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలి**

**ప్రజా ప్రతినిధులు పారదర్శకంగా బాధ్యతతో పని చేయాలి**

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై స్థానిక సంస్థ ప్రజా ప్రతినిధులకు శిక్షణ**

**పాల్గొన్న మంత్రి లక్ష్మణ్ కుమార్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని మనమంతా విజయవంతం చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు బుధవారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రంగాపూర్ లోని రాధాకృష్ణ ఏసీ కన్వెన్షన్ హాల్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై స్థానిక సంస్థ ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం

---



2 లో..

## మాజీ మావోయిస్టులకు.. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ఐఏ

# అధికారుల నోటీసులు..

**ఈ నెల 25న ఎన్ఐఏ కార్యాలయంలో హాజరుకావాలి..**

**బెంబెలెత్తుతున్న మాజీలు..**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్‌తో నిర్దేశించుకున్న టార్గెట్ 2026 మార్చి31 ముందే ప్రభుత్వాలు పోలీస్ యంత్రాంగం వేసిన అంచనాలకు మించి తెలంగాణ రాష్ట్రంలో లొంగుబాట్లు సప్తలితాలను ఇవ్వడంతో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) మరో అడుగు ముందుకు వేసింది. గత చాలా సంవత్సరాలుగా అనేక కారణాల వల్ల లొంగిపోయిన మావోయిస్టులు పలు కేసులలో జైళ్లలో కొంతకాలం శిక్ష అనుభవవించి బైల్‌పై బయటకు వచ్చినవారు జనజీవన స్రవంతిలో కలిసి, ఇంతకాలంగా సమాజంలో వారు గడుపుతున్న జీవితంపై రాష్ట్ర వ్యాప్తంగా మావోయిస్టు ప్రభావిత

## 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### మొదటి పేజీ తరువాయి..

ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిమంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ,లి 99 రోజుల కార్యక్రమం మార్చి 6 నుంచి జూన్ 12 వరకు కొనసాగుతుందని, సర్పంచ్ నుంచి మంత్రి వరకు ప్రతి ఒక్కరూ స్థానికంగా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. మార్చి 6 నుంచి మార్చి 15 వరకు పెండింగ్ ఫైల్స్ పరిష్కారం, పరిశుభ్రత గురించి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. రాజకీయ జీవితాన్ని తాను స్థానిక సంస్థ నాయకునిగా ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మన పనితీరు ఉండాలని తెలిపారు. ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకుంటూ క్షేత్రస్థాయి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించుకోవాలని మంత్రి సూచించారు. రాబోయే వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ త్రాగు నీటి ఎద్దడి రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. 99 రోజుల కార్యాచరణలో వివిధ శాఖల ద్వారా చేపట్టే కార్యక్రమాలలో భాగంగా సంబంధిత సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి ప్రజా ప్రతినిధులకు సూచించారు. గత పాలకులు వైఫల్యం చెందిన కారణంగా అనేక ఆశలతో ప్రజలు మనకు అవకాశం ఇచ్చారని, గత రెండు సంవత్సరాల వ్యవధిలో రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, నూతన రేషన్ కార్డులు జారీ , సన్న బియ్యం సరఫరా వంటి అనేక కార్యక్రమాలను అమలు చేశామన్నారు. రాబోయే బడ్జెట్లో పంచాయతీ, మున్సిపాలిటీలకు, ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ రంగానికి ప్రత్యేకంగా నిధులు కేటాయింపు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తుందని అన్నారు. ప్రజా సమస్యలను కలెక్టర్ దృష్టికి ఎప్పుడు తీసుకుని వెళ్లిన వెంటనే స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేస్తున్నారని మంత్రి అభినందించారు. ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకంగా బాధ్యతతో తమ విధులు నిర్వహించాలన్నారు. 2027లో రానున్న గోదావరి పుష్కరాలకు కూడా పెద్ద ఎత్తున ఏర్పాట్లు, దేవాలయాల అభివృద్ధికి నిధులు కూడా ప్రభుత్వం కేటాయిస్తుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, రామగుండం మేయర్ మహంకాళి స్వామి, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ లు, సర్పంచులు, సంబంధిత జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మావోయిస్టులకు.. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ఐఏ అధికారుల నోటీసులు..

### మొదటి పేజీ తరువాయి..

జిల్లాలలో సమగ్ర విచారణ జరిపిన పోలీస్ యంత్రాంగం ఇటీవల కొంతకాలం క్రితం మావోయిస్టు అగ్రనేత కట్ట రాంచంద్రరెడ్డి అలియాస్ వికల్ప్ మృతి చెందగా, ఆయన అత్యక్రియలకు అనేక ప్రాంతాల నుండి హాజరైన మాజీ నక్సలైట్లు కొంత మంది అతిగ్రప్రవర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేసినట్లు ఎన్ఐఏ అధికారులకు సమగ్ర అధారాలు లభించడంతో గత నాలుగు రోజులుగా కరీంనగర్ ఉమ్మడి జిల్లాతో పాటు ఉత్తర తెలంగాణ ప్రాంతంలోని అనేక జిల్లాలలో మాజీ నక్సలైట్లకు ఎన్ఐఏ అధికారులు నోటీసులు జారీ చేసి, ఒక్కసారిగా మాజీ నక్సల్స్‌కు షాక్ ఇచ్చింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా, ఉమ్మడి వరంగల్ జిల్లా, ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి నల్గొండ జిల్లాలలో మాజీ నక్సలైట్లకు ఎన్ఐఏ అధికారుల నుండి నోటీసులు అందడంతో స్థానికంగా ఈ అంశం చర్చానీయాంశంగా మారింది. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ భీమదేవరపల్లి పాత తాలూకాల పరిధిలో మాజీ మావోయిస్టు మాణిక్యపూర్ గ్రామానికి చెందిన లొంగిపోయిన ఒగ్గె చంద్రమౌళితో పాటు అనేక మంది మాజీలకు నోటీసులు అందాయి. ఎఫ్ఐఆర్ 4/25 కేసు దర్యాప్తులో భాగంగా మాజీ నక్సల్స్ వద్ద ఉన్న సమాచారాన్ని ఎన్ఐఏ అధికారులు సేకరించేందుకు ఈ నెల 25న హైద్రాబాద్‌లోని ఎన్ఐఏ కార్యాలయంలో హాజరుకావాలని నోటీసులలో పేర్కొన్నారు. ఈ నోటీసులు ఎన్ఐఏ డిప్యూటీ సూపరిండెంట్ కాకి రాహుల్ తేజ పేరుతో ఆదేశాలు వెలువడ్డాయి. మాజీ మావోయిస్టులు పలు కారణాల రిత్యా హైద్రాబాద్‌కు రాలేనిపక్షంలో ఈ నెల 15వ తేది లోపు వారు ఉంటున్న స్థానిక పోలీస్ స్టేషన్‌లలో రిపోర్టు చేయాలని అధికారులు నోటీసులలో ఆదేశించారు.

### అసలేం జరిగింది..? ఎందుకు నోటీసులు అందాయి.. ?

ఇటీవల సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తీగులగుట్టపల్లికి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ అగ్రనేత కట్ట రాంచంద్ర రెడ్డి అలియాస్ వికల్ప్ చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని అంబుజ్‌మడ్ దండకారణ్యంలో భద్రత బలగాలకు, మావోయిస్టులకు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆయన మరణించారు. అక్కడి ప్రభుత్వం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించడంతో ఆయన స్వగ్రామంలో అంత్యక్రియలు జరుగగా, ఈ కార్యక్రమానికి మాజీ పీపుల్స్ వార్ రాష్ట్ర నాయకులు గాదె ఇన్నయ్యతో పాటు పలు జిల్లాలకు చెందిన మరికొంత మంది మాజీ మావోయిస్టులు ఇక్కడ అంత్యక్రియలకు హజరైయ్యారు. అంత్యక్రియల సమయంలో మాజీ నక్సలైట్ నేత ఇన్నయ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా చేసిన ప్రసంగాలు తీవ్ర వివాదస్పదమయ్యాయి. ఈ సంఘటనపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) విచారణ జరిపి దీనిపై ప్రభుత్వ అనుమతితో ఆయనపై దేశద్రోహం కేసు నమోదు చేసి, జైలుకు పంపించారు. అదే కేసుకు సంబందించి మరింత సమాచారం సేకరించేందుకు మాజీ నక్సలైట్లకు నోటీసులు అందగా, వరంగల్ పాతజిల్లా పరిధిలోని చిట్యాల మండలం వెలిషాల గ్రామానికి చెందిన గాజర్ల రవి అలియాస్ గణేష్ మృతి చెందిన సమయంలో అంత్యక్రియలకు హజరైన పలువురు మాజీ మావోయిస్టులకు నోటీసులు అందినట్లు తెలుస్తుంది. మూడు రోజుల క్రితం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మాజీ మావోయిస్టులకు అక్కడి పోలీస్ యంత్రాంగం విఫలమైన మావోయిస్టు పార్టీ గురించి దిశనిర్దేశం చేసినట్లు తెలిసింది.

### మాజీ నక్సలైట్లు.. వెనెక్కి తిరిగి చూడకుండా..

ఇటీవల జరిగిన సంఘటనలకు సంబంధించి నోటీసులు అందుకున్న మాజీ మావోయిస్టులకు జాతీయ దర్యాప్తు సంస్థ ఇన్నయ్య కేసు విషయంలో వీరందరిని సాక్షులుగా పరిగణించి విచారిస్తుందా..? లేక విచారణ అనంతరం ఆ అంత్యక్రియల్లో పాల్గొన్న వారందరిపై కేసులు నమోదు చేసే అవకాశం ఉందా..? అన్న చర్చలు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ప్రాంతంలో తీవ్ర ఉత్కంఠ కలిగిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా మావోయిస్టు ఉద్యమం దాదాపు అన్ని రాష్ట్రాల పరిధిలో ఆ పార్టీ కేంద్ర, రాష్ట్ర స్థాయి నేతలు ఎన్‌కౌంటర్‌లో మృతి చెందడం, మిగిలిన వారు వందల సంఖ్యలో లొంగిపోవడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు పోలీస్ యంత్రాంగం ఇంతకాలం కష్టపడ్డ దానికి ఫలితం దక్కిందన్న సంతోషంతో పాటు ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా గతంలో లొంగిపోయిన వందలాది మంది మాజీ మావోయిస్టులు జైళ్ల నుండి బేల్‌పై వచ్చినవారు మళ్ల ఎక్కడైన పాత జ్ఞాపకాలను నెమరువేసుకుని, పొరపాటున కూడా ఆ ఉద్యమం వైపు వెనక్కి తిరిగి చూడకుండా మాజీలు ఉన్న ప్రభావిత జిల్లాలలో వారికి దిశనిర్దేశం చేసి ఉపాది మార్గాల వైపు వారికి దారి చూపి, ఆ ఉద్యమం వైపు కన్నెత్తి చూడకుండా జాతీయ దర్యాప్తు సంస్థ శాస్త్రీయ ఆలోచనల మేరకు ప్రభుత్వం ఈ దిశగా చర్యలు చేపట్టినట్లు మరో వాదన బలంగా వినిపిస్తుంది.




## మార్కులు కేవలం అంకెలే

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:**

మార్కులు కేవలం అంకెలే, నైపుణ్యమే అసలైన పెట్టుబడి అని రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితారాణా తెలిపారు.ప్రస్తుత రోజుల్లో విద్యతో పాటు వివిధ రకాల నైపుణ్యాలు ఎంతో ముఖ్యమన్నారు.అప్పుడే ఉపాధి మార్గాలు లభిస్తాయని పేర్కొన్నారు.బుధవారం కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో జరిగిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు “అకాడమిక్ ఎంపవర్మెంట్ ప్రోగ్రాం“ కార్యక్రమానికి ఉన్నత విద్యాశాఖ కమిషనర్ దేవసేనా,కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా యోగితా రాణా మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో మార్కులతో పనిలేదన్నారు.మంచి స్కిల్స్ కనబరిచిన వారే రాణించగలరని అన్నారు. రాష్ట్రంలోని ఎంపిక చేసిన ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో “అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్“ (ఏ.ఈ.డి.పీ) కోర్సులతో విద్యార్థులకు చదువుతోపాటు వృత్తివిద్య, నైపుణ్య రంగాల్లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గత ఏడాది 1200 మంది ఈ శిక్షణ పూర్తి చేసుకొని, పలు రంగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. ఈ ఏడాది 8 వేల మంది విద్యార్థులకు ఈ శిక్షణకు లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు.ప్రభుత్వ,ప్రైవేటు కళాశాలలో ఏఈడీబీ కోర్సులను ప్రవేశపెట్టాలని సూచించారు. ఏ.ఈ.డి.పిపై అధ్యాపకులకు త్వరలో శిక్షణ ఏర్పాటు చేస్తామన్నారు. కళాశాల ప్రిన్సిపల్స్ విద్యార్థులను ప్రోత్సహించి ఏఈడిపి కార్యక్రమంలో 100 శాతం సీట్లను నింపాలని కోరారు.ఉన్నత విద్యాశాఖ కమిషనర్ దేవసేనా మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదన్నారు.విద్యార్థులు పలు రంగాల్లో శక్తి సామర్థ్యాలు చాటేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. కళాశాలల నుండి విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలను నేర్చుకుని వెళ్లాలని తెలిపారు. ఏఈడిపి ద్వారా శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని కళాశాల విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యం నేర్చుకొని భవిష్యత్తులో స్థిరపడడానికి ఏఈ డిపి ఒక మంచి వేదిక అని తెలిపారు. శాతవాహన యూనివర్సిటీ సహకారంతో అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వివిధ రంగాల్లో శిక్షణ పొందాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఎంతగానో ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రతి విద్యార్థి వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి ఈ శిక్షణల ద్వారా మరింత పట్టు సాధించాలని సూచించారు.శాతవాహన వైస్ చాన్సలర్ ఉమేష్ కుమార్ మాట్లాడుతూ ఏఈడిపి కార్యక్రమాలపై యూనివర్సిటీ పరిధిలోని కళాశాల ప్రిన్సిపాళ్లతో సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. అనేక మంది విద్యార్థులకు ఏఈడిపి కార్యక్రమం ద్వారా శిక్షణలు ఇప్పించి తీర్చిదిద్దామని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే,శాతవాహన రిజిస్ట్రార్ సతీష్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఈ పంచాయతీ ఆపరేటర్లకు వేతనాలు విడుదల

**3నెలల వేతనాలను ఆయా గ్రామపంచాయితీ ఖాతాల్లోకి విడుదల**

**ఇంకా రెండు నెలల జీతం పెండింగ్ ఉంచిన ప్రభుత్వం**

**వార్త ఎఫెక్ట్**

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, మార్చి 11ః**

వార్త పత్రిక కథనంకు రాష్ట్ర ప్రభుత్వం కదిలివచ్చింది. ఈపంచాయితీ ఆపరేటర్లకు గత 5నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనలపై బుధవారం వార్తపత్రిక ఉమ్మడి వరంగల్ జిల్లా సంచికలో ప్రచురించిన “వేతనాలో మహాప్రభు“ అనే కథనంకు రాష్ట్ర అధికారయంత్రాంగం దిగివచ్చింది. 5నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఈ పంచాయితీ ఆపరేటర్లకు సంబంధించిన 3నెలల వేతనాలను ఆయా గ్రామపంచాయితీల ఖాతాల్లో విడుదల చేస్తూ బుధవారం ఉత్తర్వులు వెలువరించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1500 మంది ఆపరేటర్లకు ప్రభుత్వం వేతనాలు విడుదల చేయడంతో కాస్త ఊరట లభించింది. 5నెలలకు గాను 3నెలల జీతం మాత్రమే విడుదల చేసిన ప్రభుత్వం మరో రెండు నెలల జీతం పెండింగ్‌లో ఉంచింది. వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్న తమ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా చేసిన వార్త ప్రతికకు ఈ పంచాయితీ ఆపరేటర్లు కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి రామచంద్రునాయక్ పరామర్శ

**మహబూబాబాద్/కురవి, మార్చి11,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లాలోని కురవి మండలం జుజురు తండాకు చెందిన ఉప సర్పంచ్ దరావత్ శరత్ మాతృమూర్తి మరణించగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్‌నాయక్, కురవి మండలపార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం, సీరోలు మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, డోర్నకల్ కన్వీనర్ బండిశ్రీను, ప్రముఖ దంతవైద్య నిపుణులు డాక్టర్ వీరన్ననాయక్, మాజీ ఆలయ చైర్మన్ రామునాయక్, తుకారాంనాయక్, మొద్దులగూడెం సర్పంచ్ ప్రవీణ్, జుజురుతండా సర్పంచ్ శిరీషమధు, బానోత్ శ్రీరామ్, తిరుపనాయక్, వెంకటేష్‌నాయక్, బానోత్ రవినాయక్, రామునాయక్, మోతిలాల్, మాన్సింగ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

టెన్త్ విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా

ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి

సేవా స్ఫూర్తిని చాటుకున్న నాంపల్లి ఫౌండేషన్

తేలుకుంట జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.రవీందర్



జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు ఆటపాటలతోఅలరించారు.టెన్త్ విద్యార్థులకు నాంపల్లి ఫౌండేషన్ బాసటగా నిలవడం అభినందనీయమని తేలుకుంట జడ్పీ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కే.రవీందర్ అన్నారు.ఈ మేరకు బుధవారం పాఠశాలలో నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ పేరిట ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమంలో 10వ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు పరీక్ష సామగ్రిని ( పెన్స్,స్కేలు,ఎగ్జామ్ ప్యాడ్స్) అందించగా ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు అందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అండగా ఉండాలనే ఉద్దేశంతో ఫౌండేషన్ ప్రతినిధులు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టడం గొప్ప సమాజ స్పృహ కలిగిన కార్యక్రమాన్ని అన్నారు.గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధికి నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు,తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షి ంచారు.స్వచ్ఛంద సంస్థలు ఇలా ముందుకు వచ్చి విద్యార్థులను ప్రోత్సహించడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. పంపిణీ చేసిన సామగ్రి తమకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తూ ఫౌండేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.సంజీవరెడ్డి,ఎన్. మహేష్ కుమార్,కె. శ్రీనివాస్,ఎ.రజిత,ఎస్. గోపాల్,ఎం. వ్యాస క్రిష్ణ ,ఎం.శ్రీనివాస్,డి.రమేష్, ఎ.రాజశేఖర్,ఎంపీపీఎస్ తేలుకుంట హెచ్ఎం వి.అంజలి,సిఆర్పి ఎస్. సతీష్ పాల్గొన్నారు.

# ప్రముఖ అంతర్జాతీయ నిపుణుని నుండి గైడెన్స్

వేములవాడ రూరల్ -ప్రభాతవార్త



వేములవాడ రూరల్ మండలం లోని హన్మాజిపేట గ్రామం లోని పీఎం శ్రీ జడ్పీహెచ్ స్ హన్మాజిపేట పాఠశాలలో ప్రముఖ అంతర్జాతీయ నిపుణుడు బ్రు మధుసూదన్ రెడ్డీ రిటైర్డ్ ప్రిన్సిపాల్ గారు పాఠశాలలోని విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణ ఆత్మకంగా ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబంలో ఒక వ్యక్తి విద్యావంతుడు గుణవంతుడు లేదా మంచి ఉద్యోగం పొందిన వ్యక్తి అయినట్లయితే అతని ద్వారా కుటుంబంలోనే కాకుండా తదుపరి తరాల అభివృద్ధి కూడా మార్గం సుగమవుతుందని తెలిపారు మీ కుటుంబంలో ఆ మొదటి విద్యావంతుడు మీరైతే ఎలా ఉంటుందో ఊహించండి అని విద్యార్థులను ఆలోచింపజేసి ప్రేరేపించారు అలాగే విద్యార్థులు మంచి అలవాట్లు అలవర్చుకొని ఆరోగ్యాన్ని కాపాడుకుంటే జీవితంలో గొప్ప విజయాలను సాధించవచ్చు అని పేర్కొన్నారు మన శరీరం ఆరోగ్యంగా ఉంటే మనసు కూడా బాగా పనిచేస్తుందని అనే సూత్రాన్ని వివరిస్తూ ఆరోగ్యవంతమైన శరీరంలో మంచి ఆలోచనలు మంచి జ్ఞానం వికసిస్తాయని వివరించారు చదువుపై కూడా ఆయన కొన్ని విలువైన సూచనలు అందించారు విద్యార్థులు వరుసగా గంటల తరబడి చదవకుండా ప్రతి గంటకు చిన్న విరామం తీసుకుంటూ చదివితే నేర్చుకున్న విషయాలు ఎక్కువ కాలం గుర్తుంటాయని చెప్పారు అలాగే కేవలం 10 సార్లు చదివే బదులు ఒకసారి రాయడం ద్వారా ఆ విషయం మరింత బలంగా గుర్తుండి పోతుందని వివరించారు ఈ సందర్భంగా ఆయన మన ఊరి కవి చెప్పిన భావాన్ని ఉదహరిస్తూ ఇలా అన్నారు ::నేను ఏసీ గదిలో ఉన్న కూడా నాకు ఉడకపోస్తుంది ఎందుకో నాకు అర్థమైంది అది ::ఏమిటో తెలుసా ఈరోజు నేను కవిత రాయలేదు అదేవిధంగా విద్యార్థులు కూడా తమ టైం టేబుల్ పూర్తి చేయనప్పుడు ఇలాంటి అసంతృప్తి కలగాలి అప్పుడు మాత్రమే వారు క్రమశిక్షణలో ముందుకు సాగగలరని తెలిపారు మరియు కసి ఉంటే కృషి జరుగుతుందని కృషి జరుగుతే ఫలితం వస్తుందని సందేశాన్ని విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి గారు విద్యార్థులకు విద్యా ఆరోగ్యం క్రమశిక్షణ కృషి వంటి అంశాలపై సమగ్రంగా మార్గ నిర్దేశం చేశారు ఈ ప్రసంగం విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంచి వారి భవిష్యత్తు లక్ష్యాల సాధనకు ప్రేరణ ఇస్తుందని వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీకాంత్ రావు గారు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# గల్ఫ్ ఏజెంట్ మోసం

వివరాలు వెల్లడించిన వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వేములవాడ రూరల్ మండలం లోని నూకలమర్రి గ్రామానికి చెందినగుగులోత్ రవి ని అల్మీరియా దేశం పంపిస్తాం అని మోసం చేసిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కీ తరలించినట్టు వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం తెలిపారు నూకలమర్రి గ్రామానికి చెందిన వ్యక్తిని అల్మీరియా దేశం పంపిస్తానని జగిత్యాల జిల్లాకు చెందిన శ్రీకృష్ణ ట్రావెల్స్ కు చెందిన దండగుల మల్లేశం మరియు పల్లపు నాంపల్లి అనే ఇద్దరు వ్యక్తులు రవి వద్ద నుండి 3 లక్షల రూపాయలు తీసుకొని అక్కడ చేయాల్సిన పని కాకుండా వేరే పనిలో పెట్టడం జరిగింది మోసపోయారని గ్రహించిన రవి ఇండియాకు వచ్చి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా మోసం చేశారని నిర్ధారించి అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది.

# బి.ఎల్.ఓ ల యాప్‌లో ఓటర్ల మ్యాపింగ్ తప్పనిసరి

డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంబట్ల మానస

రామగిరి ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్(ఎస్ఐఆర్) యాప్ లో ఓటర్ల మ్యాపింగ్ తప్పనిసరని రామగిరి డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంబట్ల మానస అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయితీ ఆవరణలో బుధవారం ఎస్ఐఆర్ యాప్ పై బిఎల్ఓ లకు అవగాహన కల్పించారు. సర్పంచ్ పల్లె ప్రతిమ పివీరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రామగిరి మండలంలో 15 గ్రామ పంచాయితీలలో 42 మంది బిఎల్ఓ లు పనిచేస్తున్నారని ఆమె తెలిపారు. బీహార్, ఉత్తరప్రదేశ్ లో ఈ యాప్ ద్వారా ఓటర్ల మ్యాపింగ్ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జీపీవో పెరుక వెంకటేశ్వర్లు, రికార్డ్ అసిస్టెంట్ వరలక్ష్మి, బిఎల్ఓ లు కొండపర్తి శ్రీనివాస్, గడ్డం సునీత, పంజా శాంత, అంగురి విజయలక్ష్మి, మేడ స్వరూప, ఫీల్డ్ అసిస్టెంట్ సందవేన జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# వైన్ షాప్‌లో అవకతవకలకు పాల్పడిన ముగ్గురిపై కేసు నమోదు

వీణ వంక,ప్రభాత వార్త:

వీణ వంక మండలం చల్లూరు గ్రామములో గంద్ర రాజేశ్వర్ రావు అనే వ్యక్తి నాగేంద్ర వైన్స్ ఉంది .అదే గ్రామానికి చెందిన కొ మీరే అజయ్,అనిల్ షాపు నిర్వహణకు అప్పగించాడు. చివరకు లెక్క చేసే సరికి 25 లక్షల గోల్ మాల్‌కు పాల్పడ్డని తేలింది,దీంతో డబ్బులు ఇస్తానని ఒప్పుకొని,అడిగితే చంపుతానని ఆ ఇద్దరు రావడముతో ,రాజేశ్వర్ రావు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పై ముగ్గురిపై కేసు నమోదు చేసి నట్లు ఎస్సే ఆవుల తిరుపతి బుధవారం తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## నిందితుడికి 13 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త:

నిందితుడికి 13 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ పెద్దపల్లి ఫాస్ట్ ట్రాక్, పోక్సో కోర్టు జడ్జి కె స్వరూప రాణి తీర్పు చెప్పారు. పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధి రంగాపూర్ గ్రామానికి చెందిన గుండు నరేష్ అనే వ్యక్తి పెళ్లి పేరుతో యువతిని మోసం చేసి శారీరకంగా వాడుకున్న కేసులో ఈ శిక్ష పడింది. 2017లో బసంతనగర్ పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు చేయడంతో అప్పటి ఎస్ హెచ్ ఓ ఏ విజయేందర్ ఎఫఐఆర్ నమోదు చేశారు. అప్పటి ఏసీపీ సింధు శర్మ నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం ఏసీపీ జి కృష్ణ దర్యాప్తును పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువు కావడంతో నిందితుడికి 13 సంవత్సరాల జైలు శిక్షతో పాటు 10,000 రూపాయల జరిమానా పడింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ డోంకెన రవీందర్ సాక్షులను ప్రవేశపెట్టి నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా వాదించారు. డిసిపి బి రామ్ రెడ్డి, ఏసీపీ జి కృష్ణ, సిఐ కె ప్రవీణ్ కుమార్, ఎసఐ ఎన్ శ్రీధర్, కోర్టు సిబ్బంది ఎస్ వెంకటేశ్వర్లు, జి మల్లేష్, పి కోటేశ్వర రావులను ఈ సందర్భంగా రామగుండం సీపీ అంబర్ కిషోర్ ప్రత్యేకంగా అభినందించారు.

## యువకుడు అనుమానస్పద మృతి



**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ విషాదం నెలకొంది. మల్లాపూర్ గ్రామానికి చెందిన బనక చందు అనే యువకుడు గ్రామ శివారులోని కెనాల్ పడి అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. అటుగా వెళుతున్న స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. శరీరంపై గాయాలు ఉండడంతో తన కుమారుడిని కొట్టి చంపి ఉంటారని తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కాగా మృతుడు దుబాయ్ నుండి ఇటీవలే వచ్చినట్లు తెలుస్తోంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుడి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.హత్య, లేదా ఆత్మహత్య, అనుమనాస్పద మృతా అనేది తేలాల్సి ఉంది.

## రైల్వే పట్టాలపై పడి వ్యక్తి మృతి

ప్రమాదవశాత్తు జరిగిన ఘటనగా గుర్తింపు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

రైల్వే పట్టాలపై పడి వ్యక్తి మృతి చెందిన ఘటనపై గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. బాపూజీ నగర్ ప్రాంతానికి చెందిన షేక్ మహేబూబ్ అనే 45 సంవత్సరాల వ్యక్తి రైల్వే పట్టాలపై మృతిచెందాడు. కూలి పని చేసుకుంటూ జీవించే మహేబూబ్, గత 15 సంవత్సరాలుగా తన కుమార్తెతో కలిసి నివసిస్తున్నాడు. మార్చి 10 రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో నిద్రలో లేచి, మూత్ర విసర్జన కోసం ఇంటికి సమీపంలోని రైల్వే ట్రాక్ వద్దకు వెళ్లాడు. ఆ సమయంలో ప్రమాదవశాత్తు రైలు పట్టాలపై పడి మృతి చెందాడు. మార్చి 11 ఉదయం 08:00 గంటల సమయంలో స్థానిక సమాచారం ద్వారా మృతుని తల్లి మహ్మద్ ఫాతిమాకు విషయం తెలిసింది. కుటుంబ సభ్యులతో కలిసి ప్రభుత్వాసుపత్రికి వెళ్లి చూడగా, తన కుమారుడు మహేబూబ్ మృతిచెందినట్లు గుర్తించింది. ఈ మరణంపై ఎలాంటి అనుమానం లేదని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై మనోహర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కొత్తపల్లిలో పట్టపగలే చోరీ

### మహిళ మెడలో నుంచి

### మూడు తులాల బంగారం అపహరణ

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** కొత్తపల్లిలో పట్టపగలే చోరీ జరగడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో చెరుకు రాజిరెడ్డి, వినోద దంపతులు నివాసం ఉంటున్నారు. రాజిరెడ్డి గ్రామంలోని ఒక శుభకార్యానికి వెళ్లగా, ఇంట్లో వినోద ఒంటరిగా ఉంది. దీనిని గమనించిన గుర్తుతెలియని మహిళ ముసుగు ధరించి ఇంట్లోకి చొరబడింది. అప్పటికే ఇంట్లో ఒంటరిగా ఉన్న వినోద మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసును దొంగిలించి పరారైంది. చుట్టుపక్కల ఎవరూ లేకపోవడంతో బాధితురాలు ఎంత అరిచినా ప్రయోజనం లేకపోయింది. సమాచారం అందుకున్న పెద్దపల్లి రూరల్ ఎస్సై మల్లేష్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీమ్ ద్వారా ఆధారాలు సేకరిస్తున్నారు. గ్రామంలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని ఎస్సై గ్రామస్తులను కోరారు.

# భీమారంలో అగ్నిప్రమాదం

## 1500 ఈత చెట్లు దగ్ధం
## 60 గీత కార్మిక కుటుంబాల
## జీవనోపాధిపై తీవ్ర ప్రభావం

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండల కేంద్రంలో జరిగిన అగ్నిప్రమాదంలో భారీ సంఖ్యలో ఈత చెట్లు దగ్ధమై గీత కార్మికులు తీవ్ర నష్టాన్ని చవిచూశారు. మండల కేంద్రంలోని ఎల్లమ్మ గుడి సమీపంలో ఉన్న ఈత వనంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగి సుమారు 1500 ఈత చెట్లు పూర్తిగా కాలిపోయినట్లు స్థానిక గీత కార్మికులు తెలిపారు. మంటలు ఒక్కసారిగా ఉవ్వెత్తున ఎగిసిపడడంతో ఆ ప్రాంతానికి ఎవరూ దగ్గరికి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. కొద్ది సమయంలోనే మంటలు వేగంగా వ్యాపించి చుట్టుపక్కల ప్రాంతమంతా దట్టమైన పొగతో కమ్ముకుంది. పరిస్థితి ఆందోళనకరంగా మారినప్పటికీ కొంతమంది గీత కార్మికులు సాహసించి మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించారు. వారి ప్రయత్నాల వల్ల మంటలు మరింత విస్తరించకుండా కొంతవరకు నియంత్రించగలిగారు. స్థానికుల వివరాల ప్రకారం వేసవి ఎండల తీవ్రత కారణంగా ఈత వనంలో పొడిగా మారిన ఆకులు, పొదలు మంటలకు ఆహుతి కావడంతో అగ్ని వేగంగా వ్యాపించినట్లు భావిస్తున్నారు. ఈ అగ్నిప్రమాదంలో కాలిపోయిన ఈత చెట్లు గ్రామానికి చెందిన గీత కార్మికుల ప్రధాన జీవనాధారంగా ఉన్నాయి. ఈ చెట్లను ఆధారంగా చేసుకుని ఈత కల్లు తీసి జీవనం సాగిస్తున్న సుమారు 60 కుటుంబాలు ఒక్కసారిగా ఉపాధి కోల్పోయిన పరిస్థితి నెలకొంది. ఈత చెట్లు పూర్తిగా దగ్ధమవడంతో వచ్చే సీజన్‌లో ఆదాయం లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గీత కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ జీవనోపాధి పూర్తిగా ఈత చెట్లపైనే ఆధారపడి ఉందని, జరిగిన నష్టాన్ని ప్రభుత్వం గుర్తించి తగిన పరిహారం అందించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రతి సంవత్సరం వేసవి కాలంలో ఇలాంటి అగ్నిప్రమాదాలు ఈత, తాటి వనాల్లో తరచుగా చోటుచేసుకుంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో అగ్నిప్రమాదాలను నివారించేందుకు సంబంధిత శాఖలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు అగ్ని నియంత్రణ చర్యలు చేపట్టడం అవసరమని గ్రామస్థులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అలాగే నష్టపోయిన గీత కార్మికులకు ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

# కోరుట్ల వార్త

## ఈ నెల 13న శ్రీ అష్టలక్ష్మి దేవాలయంలో సారే,ఓడిబియ్యం, కుంకుమార్చన

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని ఆదర్శనగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి ్మ సమేత లక్ష్మీ ్మనారాయణ స్వామి వారి దేవాలయంలో ఈ నెల 13 మార్చి శుక్రవారం రోజున శ్రీ లక్ష్మీ ్మ సహిత అష్టలక్ష్మి ్మ అమ్మవార్లకు సారె, ఓడి బియ్యం సమర్పణ అనంతరం శ్రీ చక్రాలకు కుంకుమార్చన కార్యక్రమాలు కలవని దేవాలయాల ఫౌండర్ అండ్ చైర్మన్ బూరుగు రామస్వామి గౌడ్ తెలిపారు. శ్రీ లలితా సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు శ్రీ లలితా సేవా ట్రస్ట్ అధ్యక్షురాలు శ్రీమతి అడ్లగట్ల లక్ష్మీ ్మ మాట్లాడుతూ ఇట్టి సారె, ఓడి బియ్యం సమర్పణ కార్యక్రమంలో పట్టణ, పరిసర గ్రామాల మహిళలకు అందరికీ శుభ ఆహ్వానం పలుకుతున్నామన్నారు. ప్రతి మహిళకు శ్రీ చక్రం పై కుంకుమార్చన చేసేందుకు వీలుగా శ్రీ చక్రాలు సమకూరుస్తున్నామని, ఇట్టి కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎలాంటి ఫీజు లేదని తెలిపారు. ఈ వేడుకలో పాల్గొనే అందరికీ ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అమ్మవారి పేరున రెండు కనుములు, పసుపు కుంకుమలతో వాయనం ఇవ్వబడునన్నారు.

## అంజన్న ఆశీర్వాద యాత్రకు పెద్ద సంఖ్యలో తరలి రావాలి

భీమారం/మేడిపల్లి ప్రభాతవార్త :



ఉమ్మడి మేడిపల్లి మండలంలో బీజేపీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడం లక్ష ్యంగా బుధవారం మేడిపల్లి బీజేపీ కార్యాలయంలో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఉమ్మడి మేడిపల్లి మండల అధ్యక్షులు చిట్యాల సురేష్, భీమారం మండల అధ్యక్షులు నాగం శివ కుమార్ మాట్లాడుతూ మార్చి 14, 2026 శనివారం ఉదయం 6 గంటలకు కరీంనగర్‌లోని శ్రీ మహాశక్తి దేవాలయం నుండి కొండగట్టు అంజన్న దేవస్థానం వరకు నిర్వహించే "అంజన్న ఆశీర్వాద యాత్ర"ను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి మేడిపల్లి మండలం నుంచి సుమారు 500 మంది కార్యకర్తలు ఈ యాత్రలో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. భక్తులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఎర్రం మహేష్, పార్లమెంటు కోకన్వీనర్ దశరథ్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎస్.ఎం. రెడ్డి, ప్రధాన కార్యదర్శి మధు, లింగం గౌడ్, చందా రమేష్, బత్తుల రమేష్, వి. గణేష్, అల్లే రాజేష్, రఘు, అదే రమేష్, గుండ్లపల్లి రవి, పులి రమేష్, ఆర్. రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

మేడిపల్లి, ప్రభాతవార్త :



ఈనెల 14వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలను విద్యార్థులు భయాన్ని వీడి ఆత్మవిశ్వాసంతో రాయాలని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుని తల్లిదండ్రుల ఆశలను న ె ం ే ఎ ే ం ా ్చ ల ని ఆకాంక్షి ంచారు. మేడిపల్లి మండలంలోని పోరుమల్ల, కట్లకుంట, వల్లంపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి, ఎంఈఓ ఆకుల లక్ష్మీ ్మనర్సయ్యలతో కలిసి పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గుయ్య అంజన్న, సట్ట భూమేష్, ఉపసర్పంచులు గడం జలంధర్ రెడ్డి, తుర్తి రమ్య గోపి, మాజీ సర్పంచులు గడం నారాయణరెడ్డి, వెల్మ నవీన్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కుంట నారాయణ రెడ్డి, కొండ్ర గంగాధర్, తిరుపతి రెడ్డి, మురళి, ధోనిపాల శంకర్, సాయిని గంగారెడ్డి, లక్ష్మీ ్మనర్సయ్య, తిరుపతి, కపిల్, అశోక్, హన్మాండ్లు, మల్లేష్, మదుకర్, చందు, రాజు, ప్రణయ్, ప్రధానోపాధ్యాయులు హనుమానసాగర్, కరుణ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మార్కండేయ వీధి I అంగన్‌వాడీ సెంటర్ లో శ్రీమంతం, అన్నప్రసన్న

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని మార్కండేయ వీధి 1 గల అంగన్వాడి సెంటర్ లో శ్రీమంతాలు అన్నప్రాసన కార్యక్రమాలు బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా సీడీపీఓ మణిమ్మ, కౌన్సిలర్ కలాల రాధాసాయిచంద్ మాట్లాడుతూ ప్రతి నేల 05 సంవత్సరాల పిల్లలు బరువులు తీయాలి 3 నుండి 5 సంవత్సరాల పిల్లలును అంగన్వాడి కేంద్రాన్ని కి పంపించాలి. అని అంగన్వాడి సేవలను వినయోగించుకోవాలన్నారు. అనంతరం కౌన్సిలర్ కలాలా రాధాసాయిచంద్ ను సన్మానించారు.

## దేవాలయ భూమిని కాపాడాలి

### మంత్రి అడ్లూరికి కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ వినతి

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన ఎండోమెంట్స్ భూమిని రక్షి ంచేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్ వినతి పత్రం అందజేశారు. కోరుట్ల పట్టణంలోని సర్వే నంబర్ 1497లో సుమారు 3.17 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన భూమి ఎండోమెంట్స్ శాఖ పరిధిలో ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ భూమి దేవాలయ అభివృద్ధి, ఆలయానికి సంబంధించిన అవసరాల కోసం ఉపయోగపడాల్సి ఉండగా, కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకున్నారని ఆయన పేర్కొన్నారు. దేవాలయానికి చెందిన విలువైన భూములపై ఇలాంటి ఆక్రమణలు జరగడం ఆలయ పరిపాలనకు నష్టం కలిగించడమే కాకుండా భక్తుల మనోభావాలను కూడా దెబ్బతీస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత రెవెన్యూ, ఎండోమెంట్స్ అధికారులతో పూర్తి స్థాయి సర్వే నిర్వహించి, ఆ భూమి సరిహద్దులను స్పష్టంగా గుర్తించి డిమార్కేషన్ చేసిజరిగిన ఆక్రమణలను తొలగించే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్, మంత్రి అడ్లూరి

## గౌతమ్ హైస్కూల్ ముందు ఏబీవీపీ నిరసన

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని గౌతమ్ హైస్కూల్‌లో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిపై సోషల్ టీచర్ అమానుషంగా దాడి చేయడాన్ని నిరసిస్తూ, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జగిత్యాల జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్ మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులే విద్యార్థుల పట్ల కర్కశంగా వ్యవహరించడం దారుణమన్నారు. కేవలం చిన్న కారణంతో ఐదవ తరగతి అబ్బాయిని అతి దారుణంగా కొట్టడం ఆ ఉపాధ్యాయురాలి విజ్ఞతకే విరుద్ధమని మండిపడ్డారు. ఈ పాఠశాలలో ఇలాంటి ఘటనలు పునరావృత మవుతున్నాయని, యాజమాన్యం నిరక్ష ్యం వల్లే విద్యార్థులకు రక్షణ లేకుండా పోతోందని ఆరోపించారు. విద్యార్థిని కొట్టిన సదరు టీచర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న గౌతమ్ హైస్కూల్ గుర్తింపును వెంటనే రద్దు చేయాలన్నారు .భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ఎంఈఓ ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు వాసాల మహదేవ్, తరుణ్, అభిషేక్, మనీష్, వికాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బడ్జెట్ సమావేశానికి తగినంత సమయం ఇవ్వాలి

కోరుట్ల, ప్రభాతవార్త :

బడ్జెట్ సమావేశానికి తగినంత సమయం ఇవ్వాలని కోరుతూ అడిషనల్ కలెక్టర్కు మాజీ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు అన్నం లావణ్య అనిల్ గడ్డమీద పవన్ లు వినతి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 13న బడ్జెట్ సమావేశం కలదని ఎజెండా కాపిపై ఈ నెల 9న, 10న సాయంత్రం ఎజెండా పంపినారన్నారు. మున్సిపల్ ఆక్ట్ ప్రకారం బడ్జెట్ సమావేశమునకు కనీసం 7 రోజుల ముందు కౌన్సిలర్లకు తెలియజేయాలని, సభ్యులలో ఎక్కువ మంది క్రొత్తవారే కావున వారికి తగినంత సమయము ఇవ్వాలన్నారు. పట్టణ అభివృద్ధికై తయారు చేసే బడ్జెట్ను ఆదర బాదరాగా తయారు చేసి మున్సిపల్ చట్టానికి విరుద్ధంగా 2 రోజుల ముందు ఎజెండా పంపడం, ఇది కౌన్సిల్ ఏర్పడ్డ తర్వాత మొదటి సమవేశంను నిబందనలకు విరుద్ధము అన్నారు. సభ్యుల సలహాలు, సూచనలు, సహకారంతో పట్టణ అభివృద్ధి కొరకు నిబంధనల ప్రకారం సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు.

# వడ్డెర కార్పొరేషన్‌కు బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించాలి

ముఖ్యమంత్రికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి లేఖ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రాష్ట్రంలోని కుల వృత్తుల కార్పొరేషన్ల ద్వారా కులవృత్తులను ప్రోత్సహించేందుకు వడ్డెర సామాజిక వర్గానికి రాబోయే బడ్జెట్లో ప్రత్యేకంగా నిధుల కేటాయింపు చర్యలు చేపట్టాలని బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుధవారం లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్రంలో వెనకడిన కులాలకు, కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న ప్రజలకు ఆర్థికంగా, సామాజికంగా తోడ్పాటునందించడంతోపాటు స్వయం ఉపాధి కల్పిస్తూ, కులవృత్తులను ప్రోత్సహించాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన వివిధ కుల వృత్తుల కార్పోరేషన్లకు నిధుల కేటాయింపు చేపట్టకపోవడంతో కార్పొరేషన్ల ఏర్పాటు లక్ష ్యం ఆశించిన మేరకు సాధించలేకపోతున్నామన్నారు. వెనకబడిన కులాలకు కుల వృత్తులు జీవనాధారంగా కావడంతోపాటుపాటు స్వయం ఉపాధి పొందుతూ, కులవృత్తులు సంస్కృతి, సంప్రదాయాలతో ముడిపడి ఉండడంతో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలతో కుల వృత్తులు విడదీయరాని అనుబంధాలు పెనవేసుకున్నాయని అన్నారు. కులవృత్తుల కార్పొరేషన్ల ద్వారా వెనకబడిన వర్గాల కులవృత్తుల సంరక్షణతోపాటు, ఆధునిక సాంకేతికతను అందించేందుకు నైపుణ్య శిక్షణ ఇస్తూ, ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తూ, సామాజిక సమానత్వం సాధించేందుకు కార్పొరేషన్లు దోహదపడుతాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్మాణ రంగం ఒడ్డెర కులస్తులపై ఆధారపడి ఉన్నదన్నారు. ఒడ్డెర కులస్తులు శ్రమకు ప్రతిరూపకంగా, ఆడ, మగ అనే తారతమ్యాలు లేకుండ, కుటుంబ సభ్యులందరు కూడా భవన నిర్మాణ రంగంతోపాటు, ఇతర ఏవిధమైన నిర్మాణాలు అయిన చెక్ డ్యామ్,బ్రిడ్జ్, రోడ్లు, చెరువులు, కుంటల నిర్మాణం, ఏవిధమైన నిర్మాణమైన ఒడ్డెర కులస్తుల శ్రమయే ప్రధానమన్నారు. అటువంటి ఒడ్డెర కులస్తులకు ప్రతి గ్రామస్థాయిలో మరియు పట్టణాలలో కోఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసి, సొసైటీ ద్వారా వారికి ఆర్థిక సహకారం అందించి, తెలంగాణ రాష్ట్రంలోని వెనకబడిన కులాలకు ఉపాధినిస్తున్న కుల వృత్తులను ప్రోత్సహిస్తూ, ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని అందజేస్తూ, కుల వృత్తులను కార్పొరేషన్లకు నిధులు కేటాయించడంతో వారికి రాయితీపై టిప్పర్, బ్లేడ్, ట్రాలీ ట్రాక్టర్ల తోపాటు భారీ యంత్ర సామాగ్రిని అందించేందుకు తెలంగాణ రాష్ట్రంలోని కుల వృత్తుల కార్పొరేషన్ల ద్వారా కులవృత్తులను ప్రోత్సహించేందుకు వెనకబడిన కులాలను ప్రోత్సహించుటలో భాగంగా వడ్డెర సామాజిక వర్గానికి రాబోయే బడ్జెట్లో లో ప్రత్యేకంగా నిధుల కేటాయింపు చర్యలు చేపట్టాలని బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు.

## గ్రామాలలో ప్రజల తాగునీటి సరఫరాకు పంప్ ఆపరేటరులే కీలకం

ఘనంగా ఇంటర్నేషనల్ పంప్ ఆపరేటర్ డే

రామగిరి ప్రభాతవార్త:



గ్రామాలలో ప్రజల త్రాగునీటి సరఫరాకు పంప్ ఆపరేటర్లే కీలకమని వారి సేవలు అమోఘమని గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు అన్నారు.రామగిరి మండల కేంద్రంలోని రత్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో పంపు ఆపరేటర్లను బుధవారం ఘనంగా సన్మానించారు. ఇంటర్నేషనల్ పంప్ ఆపరేటర్ డే సందర్భంగా గ్రామపంచాయతీ పంప్ ఆపరేటర్ కండే సంజీవ్, కొండ.శంకర్ లను సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు, ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్ లు సత్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,"గ్రామ ప్రజలకు తాగునీరు నిరంతరం అందేలా కష్టపడుతున్న పంప్ ఆపరేటర్ల సేవలు ఎంతో గొప్పవన్నారు. వారి శ్రమ వల్లే గ్రామంలో నీటి సరఫరా సక్రమంగా కొనసాగుతోంది. ఇలాంటి సేవాభావం కొనసాగాలన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ గంగుల సంతోష్, గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. గ్రామానికి సేవ చేస్తున్న సిబ్బందిని ప్రోత్సహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రామాయణం పోటీ పరీక్షలు విజేతలకు బహుమతులు



**మంథని ప్రభాతవార్త :** విశ్వ హిందూపరిషత్ మంథని ప్రకండ ఆధ్వర్యం లో శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయ కళ్యాణ మండపంలో బుధవారం రామాయణం పోటీ పరీక్షలు నిర్వహించి గెలిచిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. పోటీ పరీక్షలో మంథని పట్టణంలోని పలు స్కూల్ నుండి సుమారు 55 మంది విద్యార్థులు పాల్గొన్నారు . విశ్వహిందూపరిషత్ మంథని ప్రకండ బాధ్యులు రావుల సతీష్ మాట్లాడుతూ సోమవారం నిర్వహించిన రామాయణ పోటీలలో 350 మంది విద్యార్థులకు రామాయణం పరీక్షలు రాయగా ప్రతి స్కూల్ నుండి 3 విభాగాలు గా విభజించి అందులోనుండి 55 మంది విద్యార్థులను సెలెక్ట్ చేసి మళ్ళీ వారికి పోటీ పరీక్షలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. బుధవారం గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమం లో విశ్వహిందూపరిషత్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్తా, మంథని .ప్రధాన కార్యదర్శి వడ్ల కొండ శ్రావణ్, సత్సంగ ప్రముక కొమురవెల్లి హరీష్ గుప్తా,సహ కార్యదర్శి గుండా శ్రీనివాస్,ధర్మా జగరణ ప్రముక కనుకుంట్ల స్వామి, ఉపాధ్యక్షులు మెడగొని రాజమోళి గౌడ్, ప్రచార ప్రముక తూర్పాటి రాము.శిశుమందిర్ కార్యదర్శి.మాడిశెట్టి సురేందర్, కెక్కెర్ల అనీల్ కుమార్.మాతృశక్తి.సంయోజక రావికంటి రేణుక, సహ సంయోజక్ కొత్త పుష్పలత, స్కూల్ టీచర్స్ భరత్ రెడ్డి , మాధవి, లావణ్య ,రమాదేవి, రాజమల్లు ఓదెలు పాల్గొన్నారు.

## హైదరాబాద్ నీరా కేఫ్ నిర్వహణకు టెండర్ల ఆహ్వానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక నీరా కేఫ్ నిర్వహణ బాధ్యతలను చేపట్టేందుకు తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్మికుల సహకార ఆర్థిక సంస్థ ఆసక్తి గల గీత పారిశ్రామిక సంఘాల నుండి టెండర్లను ఆహ్వానిస్తోందని పెద్దపల్లి ఎక్సైజ్ సిఐ నాగేశ్వర్ రావు తెలిపారు. ఈ కేఫ్‌ను రాబోయే రెండు సంవత్సరాల పాటు లీజు ప్రాతిపదికన నిర్వహించేందుకు ఈ టెండర్ ప్రక్రియను చేపట్టినట్లు వెల్లడించారు. ఈ టెండర్ ప్రక్రియలో పాల్గొనాలనుకునే గీత పారిశ్రామిక సంఘాలు, ఎండి, టిజిటిటిసిఎఫ్సి, హైదరాబాద్ పేరిట రూ. 1,000 డీడీని చెల్లించి టెక్నికల్ బిడ్‌ను పొందాల్సి ఉంటుంది. దీనితో పాటు రూ. 2 లక్షల ఈఎండీ డిపాజిట్ చేయవలసి ఉంటుందని తెలిపారు. దరఖాస్తు చేసుకునే సంఘాలు ఎక్సైజ్ శాఖ నుండి పొందిన చెల్లుబాటులో ఉన్న లైసెన్స్, సర్టిఫికెట్, కులం, ఐడి ప్రూఫ్, సొసైటీ తీర్మానం పత్రం, ఒకవేళ సదరు వ్యాపారంలో గతంలో అనుభవం ఉన్నట్లయితే దానికి సంబంధించిన సర్టిఫికెట్లను తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ టెండర్ల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 9న ప్రారంభం కాగా, మార్చి 18వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల వరకు గడువు నిర్ణయించారని పేర్కొన్నారు. అనంతరం, మార్చి 20వ తేదీన టెక్నికల్ బిడ్‌లను అధికారులు తెరుస్తారని తెలిపారు. ఈ టెండర్‌కు సంబంధించిన మరింత సమాచారం లేదా ఇతర నిబంధనల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని, లేదా పెద్దపల్లి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కార్యాలయంలో సంప్రదించాలని అధికారులు సూచించారు. అర్హత కలిగిన గీత పారిశ్రామిక సంఘాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌కు మరమ్మత్తులు

తాగునీటి కష్టాలను తీర్చిన సర్పంచ్

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం ఖమ్మంపల్లి ఎస్సీ కాలనీలో గత మూడు సంవత్సరాల క్రితం నిర్మించిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిరుపయోగంగా తయారయ్యింది. ఎస్సీ కాలనీవాసులకు తాగునీటి సమస్యపై సర్పంచ్‌కు విన్నవించగా, బుధవారం మరమ్మత్తులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భద్రు, సర్పంచ్ నక్క రాజేశ్వరీ రాజయ్య, వార్డు సభ్యులు మెంత్రి నర్సయ్య, కాలనీవాసులున్నారు.

## లక్ష్మీ నగర్ అభివృద్ధికి భారీగా నిధులు మంజూరుపై హర్షం

మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

**రామగిరి ప్రభాతవార్త:**రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఓల్డ్ లద్నాపూర్ (లక్ష్మీ నగర్) ఆర్ఆర్ సైట్ అభివృద్ధి కోసం రూ,, 1.50 కోట్ల నిధులు మంజూర్ పై రత్నాపూర్ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం రత్నాపూర్ కాంగ్రెస్ గ్రామ శాఖఅధ్యక్షుడు ధర్మల వెంకటేష్ ఆధ్వర్యంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. రూ.1.50 కోట్ల నిధుల తో లక్ష్మీ నగర్‌లో సీసీసిమెంట్ రోడ్డుల నిర్మాణానికి రూ.ఒక కోటి, త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు రూ.25 లక్షలు, విద్యుత్ సరఫరాకు మెరుగుపర్చేందుకు రూ.25 లక్షలు 2025..2026 ఆర్థిక సంవత్సరంలో డీ.ఎం.ఎఫ్.టి నిధులను మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేయడం జరిగింది. ఈ నిధులు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు అవినాష్ గౌడ్, కేక్కర్ల శ్రీనివాస్ గౌడ్, కండె గట్టయ్య, మట్ట రాజ్ కుమార్, కొడాలి సది, కనవేణ సది, భోగి ప్రకాష్, కుంట చక్రి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## అభివృద్ధిలో దూసుకుపోతున్న పెద్దాపూర్ 4 లక్షలతో డ్రైనేజీ పనుల ప్రారంభం

జూలపల్లి,ప్రభాతవార్త:

అభివృద్ధిలో దూసుకుపోతున్న పెద్దాపూర్ గ్రామానికి సర్పంచ్ గా తన పూర్తిస్థాయి సహకారంతో పాలన సాగిస్తున్నామని సర్పంచ్ తొగరు శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు బుధవారం జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని కుర్మపల్లి హామ్లెట్ కాలనీలో నూతన డ్రైనేజీ నిర్మాణ పనులను సర్పంచ్ తొగరు శ్రీనివాస్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..... గ్రామాభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టేముక్కల రవీందర్ రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ప్రత్యేక సహకారంతో డిఎంఎఫ్టి నిధుల నుండి 4 లక్షల రూపాయల గ్రాంట్‌ను మంజూరు చేయించుకున్నట్లు వివరించారు.ఈ నిధులను కుర్మపల్లిలో అత్యవసరంగా ఉన్న 110 మీటర్ల డ్రైనేజీ నిర్మాణం కోసం కేటాయించినట్లు తెలిపారు.గ్రామం మరింత అభివృద్ధి చెందాలంటే రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని,ఎవరు అభివృద్ధి పనులు చేపట్టినా తాను పూర్తిస్థాయిలో సహకరిస్తానని ఆయన స్పష్టం చేశారు.మురికినీటి సమస్య నుంచి కాలనీ వాసులకు విముక్తి కలిగించడమే తమ ప్రాధాన్యత అని,రానున్న రోజుల్లో మరిన్ని నిధులు మంజూరు చేయించి గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జెల్ల కనకయ్యతో పాటు తేలుకుంట సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్,చీమలపేట సర్పంచ్ లంక స్వామి పాల్గొన్నారు.వీరితో పాటు వార్డు సభ్యులు భైర మల్లమ్మ,తీగల అశోక్,పెసరు లచ్చయ్య,సంకెండ్ల శోభా, కళ్లెపెల్లి స్వామి,బుర్ర మహేష్,రంగు రాజకుమార్,రఫీ,గ్రామస్తులు బుచ్చయ్య, ఎల్లయ్య, మహేందర్,రవి,నరేష్ తదితరులు పాల్గొని పనులను పర్యవేక్షి ంచారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్న నాయకులకు ఈ సందర్భంగా కాలనీ వాసులు ధన్యవాదాలు



# 10వ తరగతి విద్యార్థులకు భరోసా

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

బుధవారం హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల సెకండరీ పాఠశాలలో హుజురాబాద్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదవ తరగతి విద్యార్థులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జయన్న ఫౌండేషన్ అధినేత గుడిపాటి జయపాల్ రెడ్డి, ఆయన సతీమణి మాజీ ఎంపిటిసి గుడిపాటి సరితలు మండలంలోని 291 మంది విద్యార్థులకు పరీక్షలకు వెళ్లడానికి 700 రూపాయలు, పరీక్ష ప్యాడ్, అభ్యాస దీపికలు, ఇతర పరీక్ష సామాగ్రి అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో హుజురాబాద్ ఎంఈఓ విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులకు చేయూతనివ్వడానికి జయన్న ఫౌండేషన్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. నిరుపేద విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడానికి ముందుకు వచ్చిన ఫౌండేషన్ అభిలాష అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి తోడ్పాటు ఇస్తున్న ఫౌండేషన్ మంచి సాంప్రదాయానికి శ్రీకారం చుట్టిందన్నారు. జయన్న ఫౌండేషన్ అధినేత గుడిపాటి జయపాల్ రెడ్డి మాట్లాడుతూ తాను చిన్నతనంలో అనుభవించిన కష్టాలను ప్రస్తుత తరుణంలో మరి బీద విద్యార్థి అనుభవించకూడదనే ఉద్దేశంతో తన ఫౌండేషన్ ద్వారా ఆర్థికంగా చేయుతనివ్వాలని సంకల్పించామని అన్నారు. విద్యపై ఖర్చు చేయడం ఖర్చుగా భావించరాదని, అది పిల్లల భవిష్యత్తుతో పాటు దేశ భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందన్నారు. గత ఏడాది సైతం హుజురాబాద్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించాలని, అదే విధంగా ఈ ఏడాది కూడా ముందుకు వచ్చానని అన్నారు. కేవలం కార్పొరేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులకే అన్ని రంగాల్లో సేవలు అందుతాయని, ప్రభుత్వ పాఠశాలల్లో కూడా అలాంటి మెరుగైన సేవలందించాలనే ఉద్దేశంతో ఖర్చు కోసం కాకుండా విద్యార్థుల మేలు కోసం ఈ పని చేస్తున్నానని అన్నారు. ఆయన సతీమణి గుడిపాటి సరిత మాట్లాడుతూ... పేద ప్రజలకు సేవ చేయాలనే తన భర్త జైపాల్ రెడ్డి



సంకల్పంని తాను కూడా బలపరుస్తూ ఆయన వెంట సేవ చేయడానికి వస్తున్నానని అన్నారు. ప్రతి ఏడాది పదవ తరగతి విద్యార్థులకు ఆర్థికంగా చేయూతనివ్వడమే కాకుండా మండలంలోని వృద్ధులందరికి ఉచితంగా నేత్ర శస్త్ర చికిత్సలు జరిపించామని అన్నారు. ఇంతే కాకుండా ఉచితంగా అంబులెన్స్ సౌకర్యం, సింగాపూర్ లో దళిత కాలనీలో మంచినీటి సౌకర్యం కల్పించామని అన్నారు. వైద్య అవసరాల నిమిత్తం ఉచితంగా అంబులెన్స్ ను పంపిస్తున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్ళకు గురికావద్దని, లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా ముందుకు సాగాలన్నారు. చదువుతోనే బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. విద్యార్థుల ఉన్నత చదువులకు తన వంతు సహాయం చేస్తూనే ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బొరగాల తిరుమల, డిఎం శోభారాణి, సమ్మిరెడ్డి, అనురాధ, ఖైరున్నీసా, ప్రదీప్, చెల్మల సంజీవ రెడ్డి, పరాంకుశం వెంకటేశ్వర స్వామి, చిరంజీవి, విశ్రాంత జిహెచ్ఎం వేల్పుల రత్నం, విశ్రాంత టీచర్ పలకల ఈశ్వర్ రెడ్డి, కౌన్సెలర్ ఖాలీక్ హుస్సేన్, స్వామి రావు, మారుతి ప్రసాద్, మాధవ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లలిత కళా సమితి 50 వసంతాల వేడుకలు విజయవంతం చేయాలి

**లలిత కళా సమితి అధ్యక్షులు గోదూరు మురళి.**



**మెట్ పల్లి, ప్రభాతవార్త:** పట్టణంలోని చావిడి చౌరస్తాలో ఈనెల14న జరిగే లలిత కళా సమితి మెటుపల్లి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 50 వసంతాల ముగింపు వేడుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లలిత కళా సమితి అధ్యక్షులు గోదూరు మురళి,వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టేల గంగాధర్ లు అన్నారు.ఈసందర్భంగా 50వసంతాల వేడుకల కార్యక్రమ పోస్టర్, కరపత్రాన్ని పట్టణంలో చావిడి వద్ద బుధవారం విడుదల చేశారు. ఈసందర్భంగా జగిత్యాల జిల్లా రంగస్థల కళాకారుల సమాఖ్య కన్వీనర్,మాజీ ఎంపీపీ కోటగిరి వెంకటస్వామి మాట్లాడుతూ..రోజు రోజుకు మరుగున పడిపోతూ ఆదరణ కోల్పోతున్న మన జీవన శైలిని తెలియజేసి శాస్త్రీయ, సాంస్కృతిక,జానపద మువ్వల సవ్వడులను, మనిషి గుండె పొరలను తట్టిలేలేపే మహిళా డప్పు దరువులను,కోలాటాలను, ఒగ్గుడోలు,వీధి నాటకాలు, హరికథ, బుర్రకథలను ఒకే రోజు ఒకే వేదికపై ప్రదర్శింపజేసి నిర్వహించే విభిన్న కళారూపాల కళాజాతరను వీక్షించి కళాకారులను ఆశీర్వదించి ఆనందాన్ని పొందగలరని కోరారు.ఈకార్యక్రమంలో లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కోటగిరి చైతన్య, స్రవంతి నృత్య కళానికేతన్ అధ్యక్షులు అందె మారుతి బాపూజీ,నంబి రాజేందర్ శర్మ,సభ్యులు బండి రవి, మర్రి భాస్కర్,తుమ్మనపల్లి రాజు,శేఖర్,నవీన్, గంగాధర్,పాల్గొన్నారు.

# రాంపూర్ లో ఉచిత వైద్య శిబిరం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**




హుజురాబాద్ మండలంలోని రాంపూర్ గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. జిల్లా గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ హుజురాబాద్ ఎన్ఎస్ఎస్ యూనిట్ వారు ఏడు రోజుల స్పెషల్ ఎన్ఎస్ఎస్ క్యాంపులో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు ఫ్రీ హెల్త్ క్యాంప్ లో పాల్గొన్నారు. ఈ ఫ్రీ హెల్త్ క్యాంపులో ఈ డాక్టర్ తులసి దాస్, డాక్టర్ శశాంక్, డాక్టర్ ప్రత్యూష లు పాల్గొని రాంపూర్ గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఇంటింటికి వెళ్లి గ్రామస్తులను ఫ్రీ హెల్త్ క్యాంపునకు విద్యార్థిని, విద్యార్థులు తీసుకొచ్చారు. ఈ క్యాంపులో గ్రామ సర్పంచ్ సింగేత గణేష్, పారామెడికల్ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. కాగా డాక్టర్ సరళ ఝాన్సీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని పర్యవేక్షించారు.

# కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు : దూడ శ్రీకాంత్..

**కమలాపూర్: ప్రభాత వార్త.** బుధవారం శనిగరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి బోర్డు పరీక్షలు రాయబోతున్న విద్యార్థిని, విద్యార్థుల అందరికీ డిఎస్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు దూడ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎగ్జామ్ ప్యాడ్స్,స్కేల్, పెన్స్ అందించారు.మార్చి 14 నుంచి జరగబోయే 10వ తరగతి పరీక్షలను ప్రతి ఒక్కరు బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని దూడ శ్రీకాంత్ తెలిపారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి లోవకకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రతి ఒక్క ప్రశ్నను జాగ్రత్తగా చదివి, సమాధానాలు రాయాలని తెలిపారు.విద్యార్థులకు పరీక్షల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, కాలం విలువ గురించి వివరించారు. కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని, అదే విధంగా మంచి ఫలితాలు సాధించడం ద్వారా జీవితంలో ఎన్నో అవకాశాలు లొస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల ఎంఈఓ శ్రీధర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఫౌండేషన్ సభ్యులు బండి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త



## కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదలకు వరం

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.**



**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదలకు వరం అని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మెట్‌పల్లి పట్టణ,మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బుధవారం పంపిణీ చేశారు.ఇందులో భాగంగా రూ.65,07,540/ల విలువగల 65 కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు.ముఖ్యంగా కళ్యాణ లక్ష్మి,షాదిముబారక్ పథకాల ద్వారా ఆడపిల్లల వివాహ సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గి,పేద కుటుంబాలకు పెద్ద సహాయంగా నిలుస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తానని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఎంపిడివో సురేష్,ఆర్ఐ ఉమేష్,నాయకులు మారు సాయిరెడ్డి,ఎనగందుల శ్రీనివాస్,ఆత్మకూర్ సర్పంచ్, ఉప సర్పంచ్ లు చిట్యాల రాజార్నా,కసాడి తిరుపతి,కౌన్సిలర్ లు మాసుల ప్రవీణ్,ఎన్నగదుల శ్రీనివాస్,బిఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపూర్ మల్లన్న స్వామిని దర్శించుకున్న మంత్రి తనయుడు



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో గల మల్లన్న స్వామిని రాష్ట్రమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తనయుడు హరీశ్వర్ కుమార్ బుధవారం దర్శించుకున్నారు.ఈసందర్భంగా ఆయనను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి,స్వాగ్నత పలికారు. అనంతరం ఆయన మల్లన్న స్వామికి విశేష పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమలో కాంగ్రెస్ నాయకులు కాటిపెల్లి శ్రీనివాస్ రెడ్డి,కోరుట్ల బులియన్ అధ్యక్షులు బిజ్జారపు శ్రీనివాస్,ఆలయ చైర్మన్ జవిడి తిరుపతి,వైస్ చైర్మన్ మెరుగు విలాస్ గౌడ్,నాయకులు బైరి సురేష్, మెరుగు రమేష్ గౌడ్,మిట్టపల్లి నారాయణరెడ్డి,తేలుకంటి శంకరయ్య,వీడిసి చైర్మన్ మెరుగు దశ గౌడ్,ఆలయ ధర్మకర్తలు తేలుకంటి రఘు, దశ గౌడ్,బుడుత గోపి,గొర్రె రంజిత్,తదితరులు పాల్గొన్నారు.

# సెస్ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

సెస్ ఉద్యోగ, విద్యుత్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వరరావు డిమాండ్ చేశారు. కార్మికులు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ అనుబంధం ఆధ్వర్యంలో 72 గంటల విధుల బహిష్కరణ బుధవారం సెస్ కార్యాలయం ఆవరణలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర రావు మాట్లాడుతూ అన్ని క్యాడర్ లలో గల ఉద్యోగులకు తక్షణమే ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. విలేజ్ ఎలక్ట్రికల్ వర్కర్ (వీఈడబ్ల్యూ) గా విధులు నిర్వహిస్తున్న సమయంలో మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఇచ్చిన కారుణ్య నియామకాలను ఇప్పటివరకు రెగ్యులరైజ్ చేయలేదని, వాటిని వెంటనే రెగ్యులర్ చేయాలని విజ్ఞప్తి చేసారు. సెస్ పరిధిలో గల కార్మికులకు ఉద్యోగులకు ఫిక్స్డ్ ట్రావెలింగ్ అలవెన్స్ గతంలో చెల్లించేవారని,ప్రస్తుతం ఇవ్వడం లేదని వాటిని మళ్లీ పునరుద్ధరించాలని డిమాండ్ చేసారు. ప్రతి ఉద్యోగికి నాణ్యమైన రక్షణ




పరికరాలు అందించాలని, అసిస్టెంట్ హెల్పర్ అనే పేరును జేఎల్ఎం గా మార్చాలన్నారు.2025 నవంబర్ నుండి అనువల్ గ్రేడ్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని తెలిపారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించనీయుల రానున్న రోజుల్లో నిరవధిక సమ్మెలోకి వెళ్లడానికి కూడా వెనకాడబోమని ఈ సందర్భంగా నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలువాల స్వామి, జిల్లా అధ్యక్షులు కర్నాల అనిల్ కుమార్, ఉద్యోగులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నమ్మించి మోసం చేసింది

**ఇల్లంతకుంట,ప్రభాతవార్త**

రైతులు గత నెల రోజుల నుండి రిలే నిరాహార దీక్ష చేపట్టిన పట్టించుకునే నాధుడే లేదని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ విమర్శించారు.రంగనాయక సాగర్ 11/6 కాల్వ నిర్మాణ పనులు పూర్తి చేయాలని రైతులు పెద్దలింగాపూర్ గ్రామంలో రిలే నిరాహార దీక్ష చేస్తున్న శిబిరాన్ని బుధవారం సందర్శించినారు. మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్,రామోజీపేట,తంగళ్లపల్లి మండలం నరసింహులపల్లి సహా 12 గ్రామాల రైతులు గత నెల రోజుల నుంచి దీక్షలో పాల్గొన్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేదన్నారు.ఎమ్మెల్యే



కవ్వంపల్లి సత్యనారాయణ స్పందించి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.అనంతరం పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ ఉద్యమకారుడు సబ్బుల బాలయ్య అనారోగ్యంతో గత కొద్దిరోజుల క్రితం మరణించగా వారి కుటుంబ సభ్యుల పరామర్శించారు.ఈ కార్యక్రమంలోజిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు,మాజీ సర్పంచ్ జితేందర్ గౌడ్,ఇల్లంతకుంట తంగళ్ళపల్లి మండలాల రైతులు పాల్గొన్నారు.




## ఉపముఖ్యమంత్రిని కలిసిన మండల నాయకులు



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో పాటు మండల నాయకులు హైదరాబాద్ లో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఉప ముఖ్యమంత్రిని శాలువతో సత్కరించారు.అర్ధాంతరంగా మిగిలిపోయిన రంగనాయకసాగర్ 11/6 కాలువ పనుల పూర్తి కోసం నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరగా మంత్రి సానుకూలంగా స్పందించి పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,పీసీసీ కోఆర్డినేటర్ పాశం రాజేందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ ఐలయ్య,మహేందర్ రెడ్డి,నియోజక వర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి,కేతిరెడ్డి నవీన్ రెడ్డి, కేతిరెడ్డి వెంకటరెడ్డి,బండారు రవి,ఈర దేవరాజ్,పయ్యావుల కనకయ్య,రవి,గాదె మధు,అశోక్ యాదవ్,ఈర ఎల్లయ్య, జంగిటి మోహన్, కడుటం శ్రీను పాల్గొన్నారు.

## మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**



మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ లో ఎద్దుగుట్ట మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవం లో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ మల్లన్న స్వామి కృపతో ప్రజలందరు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో సంతోషకరమైన జీవితం గడపాలని పాడిపంటలు వ్యాపర మొదలగు రంగాలలో అభివృద్ధి సాధించాలని ఆ మల్లన్న స్వామిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తోట ఆగయ్య. జిందం చక్రపాణి, లింగంపల్లి భాగ్యలక్ష్మి ృ , దొంతినేని కళ్యాణి , దార్నం అరుణ, ఎలుక వెంకటేశం, మంచే శ్రీనివాస్ , యాదవ సంఘం నాయకులు సభ్యులు భక్తులు పాల్గొన్నారు


## అంజన్న ఆశీర్వాద యాత్రను విజయ వంతం చేయాలి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

ఈ నెల 14న కేంద్రం సాయ మంత్రి బండి సంజయ్ చేపట్టే అంజన్న ఆశీర్వాద యాత్రను విజయవంతం చేయాలనీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రములో బుధవారం ఆయన మాట్లాడుతూ మార్చి 14 శనివారం ఉదయం 6 గంటలకు కరీంనగర్ మహాశక్తి దేవాలయం నుండి కొండగట్టు వరకు సాగే పాదయాత్రలోమండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు అనిల్,రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం,జిల్లా కౌన్సిల్ సభ్యులు బత్తిని సాయి గౌడ్,సీనియర్ నాయకులు కోలనూరి ముత్తక్క,బత్తిని స్వామి,పండగ లక్ష్మణ్, శ్రీనివాస్ రెడ్డి,పినికాశి అనిల్ పాల్గొన్నారు.

## మాల జంగం ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్ట్ర మాల జంగం కులస్తుల హక్కులను,ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి తెలంగాణ రాష్ట్ర మాల జంగం అధ్యక్షులు పర్షశ్యామ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాలూకా రాజేందర్ పిలుపు మేరకు ఈ నెల(15)న ఆదివారం ఖైరతాబాద్ లో జరిగే మాలజంగం మహేశ్వరుల మహసభను విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలము, అవూనూర్,గ్రామాల్లో పిలుపునిచ్చారు.ఈ సభకు రాష్ట్రములోని కుల సంఘాల నాయకులు,సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమములో దాసరి విశ్వనాథ్,ప్రధాన కార్యదర్శి చిదేరేప్రభు స్వామి,కోశాధికారి కందురి సత్యాలింగం, కార్యనిర్వహాకుడు తమ్మడి రాజలింగం,మెండే మురళీ,కురుకుంట్ల శ్రీశైలం, మెండే అనిల్,అరె నాగేశ్వర్,ఏర్పుల రాజలింగం,దాసరి దేవయ్య,దాసరి భీమరాజు,అరె నాగలింగం,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాపన మహోత్సవాలను విజయవంతం చేయాలి

**ఇల్లంతకుంట,ప్రభాతవార్త**

మండలంలోని అనంతారం గ్రామ సీతారాముల దేవాలయంలో ఈనెల 23 నుంచి 27వరకు నిర్వహించనున్న ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాలను విజయవంతంచేయాలనీ స్థానిక సర్పంచ్ రజిత వెంకటేశం కోరారు.బుధవారం ప్రతిష్టాపన కార్యక్రమ పత్రికను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచులు,మాజీ ఉపసర్పంచ్ లు,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## పీఎంజెజెబివై చెక్కు పంపిణీ

**గంభీరావుపేట,ప్రభాతవార్త:**



ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన పథకం కింద రూ. రెండు లక్షల చెక్కును ఖాతాదారునికి బుధవారం అందజేశారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని కేడీసీసీ బ్రాంచ్ నందు చెక్కు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని నర్మాల గ్రామానికి చెందిన ఐలేని వెంకట్రావు బ్రాంచ్ నందు ఖాతాదారుడై గత సంవత్సరం గుండెపోటుతో మృతి చెందాడు. వారి నామినీ ఐలేని రమ్యకు పి ఎంజెజెబివై పథకం కింద మంజూరైన చెక్కును ఏజీఎం నరసింహారెడ్డి చేతుల మీదుగా వారికి అందజేశారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఫీల్డ్ అఫిసర్ దుర్గం ఆడిటర్లు శ్రావణి, ఇంబ్రహీమ్ బ్రాంచ్ సిబ్బంది తిరుపతి, గంగాధర్, రాజు, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎన్నుకోవాలి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

పదవవతరగతి విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ కోరారు.మండలంలోని దాచారం,వల్లంపట్ల, రేపాక పాఠశాలల్లో బుధవారం జరిగిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశములో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.వీడ్కోలు సమావేశంలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలలో నృత్యాలు చేస్తూ చూపరులను అబ్బుర పరిచారు.ఈ కార్యక్రమంలోసర్పంచులు కుడుముల రేణుక, నేరెళ్ల విజయ్ గౌడ్,మల్లేశం,శివాని,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,ఉప సర్పంచుల పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థల సేవలు ఎంతో గొప్పవి

## ⦿ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





స్వచ్ఛంద సంస్థల సేవలు ఎంతో గొప్పవనీ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ గొల్లపల్లి రోడ్ లో గల సత్య హరిచంద్ర స్మశాన వాటిక లో రోటరీ ఆపి రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థల ద్వారా ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమం,పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని మొక్కలు నాటిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ సంజయ్ కుమార్మాట్లాడుతూ3 దశాబ్దాలుగా ఆపి రూటరీ రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం.హైదరాబాద్ మహాప్రస్థానం తరహాలో అత్యున్నత సదుపాయాలు కల్పనకు కృషి పుట్టిన వారు గిట్టక తప్పదు చనిపోయిన తర్వాత వారి ఆత్మ ప్రశాంత వాతావరణంలో ఉండే విధంగా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది పట్టణ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కూడా ఉండాలి.ఆపి రోటరీ రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో స్మశాన వాటిక అభివృద్ధి పనులు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ లు అరవ లక్ష్మీ, పద్మ సింగరావు, రాగుల ప్రదీప్, పిట్ట ధర్మరాజు బొలుసాని శ్రీనివాస్, రోటరీ క్లబ్ అధ్యక్షులు చారి, రెడ్ క్రాస్ సభ్యులు మంచాల కృష్ణ,సిరిసిల్ల శ్రీనివాస్,టివి సూర్యం,బోడ్ల జగదీష్,వేణుగోపాల్,నాయకులు సుధాకర్ రావు,స్వచ్ఛంద సంస్థ సభ్యులు కౌన్సిలర్లు నాయకులు మున్సిపల్ సిబ్బంది,ఎన్సిసి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక రూపకల్పనలో జనగణన అత్యంత కీలకం

## ⦿జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





దేశ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో జనగణన అత్యంత కీలకమని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత పేర్కొన్నారు. బుధవారం జిల్లా ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో జనగణన-2027 ప్రక్రియలో భాగంగా జిల్లా ,చార్జ్ స్థాయి అధికారులకు నిర్వహించిన హౌస్‌లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సెస్ తొలి దశ శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 11 నుండి 13 వరకు మూడు రోజుల పాటు కొనసాగే ఈ శిక్షణలో అధికారులు గణాంకాల సేకరణపై పూర్తి అవగాహన పెంచుకోవాలని సూచించారు.ప్రజల నివాస గృహాలు, మౌలిక సదుపాయాలు, కుటుంబ వివరాలను ఈ దశలో అత్యంత నిశితంగా నమోదు చేయాల్సి ఉంటుందని వివరించారు.జనగణన ప్రక్రియను పూర్తి పారద ర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. డేటా సేకరణలో డిజిటల్ పరికరాల వినియోగం ఫీల్డ్ స్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు,భవిష్యత్తు అభివృద్ధి పనుల ప్రణాళికలకు ఈ గణాంకాలే ప్రాతిపదిక అని, అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ బాధ్య తను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు,చార్జ్ అధికారులు,సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మించాలి

### మేడిగడ్డకు మరమ్మతులు చేపట్టండి.

### సీఎం రేవంత్ రెడ్డికి మాజీమంత్రి జీవన్ రెడ్డి లేఖ



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**తుమ్మడి హట్టి వద్ద ప్రాజెక్టు నిర్మించి మేడిగడ్డ ప్రాజెక్టులో మత్తులు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి లేక రాశారుకాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడం,పగుళ్లు రావడంపై మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు ప్రాజెక్టు భద్రత ఉత్తర తెలంగాణ సాగునీటి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోవడానికి కారణమైన నిర్మాణ సంస్థలు తమ బాధ్యత నుండి తప్పుకోలేవని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. డిఫెక్టివ్ లయబిలిటీ పీరియడ్‌ఖి నిబంధనల ప్రకారం వారి నుండే మరమ్మతు ఖర్చులు వసూలు చేయాలని, విఫలమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.గత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించిన విధంగా 152 మీటర్ల ఎత్తుతో తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మించాలని సూచించారు. దీనివల్ల గ్రావిటీ ద్వారా నీటిని తరలించే అవకాశం ఉంటుందని,తద్వారా భారీ విద్యుత్ ఖర్చులు తగ్గుతాయని వివరించారు.100 మీటర్ల ఎత్తులో మేడిగడ్డ వద్ద బ్యారేజీ కట్టడం వల్లే నేడు ఈ సమస్యలు వచ్చాయని ఆయన విమర్శించారు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనలను పాటిస్తూ యుద్ధ ప్రాతిపదికన మేడిగడ్డ, అన్నారం,సుందిళ్ల బ్యారేజీలకు మరమ్మతులు చేయాలని కోరారు.ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో తుమ్మిడిహట్టి నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించి,ఉత్తర తెలంగాణ రైతాంగానికి భరోసా ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరారు.నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనలకు అనుగుణంగా మేడిగడ్డ, అన్నారం,సుందిళ్ల బ్యారేజీలకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని,వాటిని త్వరగా వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. రాబోయే 2026-27 బడ్జెట్‌లో తుమ్మిడిహట్టి ప్రాజెక్టుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని సీఎంను కోరారు. 2027-28 నాటికి ఈ పనులు పూర్తి చేసి,ఉత్తర తెలంగాణ జిల్లాలైన ఆదిలాబాద్, నిజామాబాద్,కరీంనగర్ రైతులకు సాగునీరు అందించడంతో పాటు హైదరాబాద్ నగర తాగునీటి అవసరాలను తీర్చవచ్చని వివరించారు.గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం శాస్త్రీయత లేకుండా మేడిగడ్డ వద్ద బ్యారేజీ కట్టడం వల్ల ప్రజల సొమ్ము వృథా అయిందని, ఇప్పుడు ఆ తప్పులను సరిదిద్ది తక్కువ ఖర్చుతో కూడిన తుమ్మిడిహట్టిని పూర్తి చేయడమే సరైన మార్గమని లేఖలో స్పష్టం చేశారు.

# జిల్లా ఆత్మ చైర్మన్‌గా కాటిపల్లి గంగారెడ్డి నియామకం

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ చైర్మన్‌గా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు,మాజీ ఎంపీపీ కాటిపల్లి గంగారెడ్డి నియమితులయ్యారు.ఈ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ,గంగారెడ్డి బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గంగారెడ్డికి శాలువా కప్పి,పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లాలో వ్యవసాయ రంగ అభివృద్ధికి, రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరవేయడంలో గంగారెడ్డి తన అనుభవంతో కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజెంగి నందయ్య, పాల్గొని నూతన చైర్మన్‌కు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావుతో పాటు ప్రముఖ నాయకులు రవీందర్ రావు, కోల శ్రీనివాస్, శేఖర్ రెడ్డి, బాల ముకుందం,నక్కల రవీం దర్‌రెడ్డి, సొల్లు సురేందర్, ఇతర కార్యకర్తలు, అను చరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణం తీన్ ఖని చౌరస్తా సమీపంలో గల ప్రభుత్వ పాఠశాల న్యూ హైస్కూల్ లో 10వ తరగతి విద్యార్థులకు 33వ వార్డు బిఆర్ఎస్ నాయకులు కుక్కల శ్రీకాంత్ పరీక్ష ప్యాడ్ పెన్నులు పంపిణీ చేశారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు దృష్టిలో పెట్టు కొని ప్రశాంతమైన వాతావరణంలో కృషి పట్టుదలతో ఇష్టపడి చదువుతూ అత్యున్నత మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఇది ఒక ప్రోత్సాహకర బహుమతిగా భావించి మంచి మార్కులు సాధించి ఇటు పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వేడుకున్నారు. ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టిఎస్‌ఓల శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్, విద్యార్థులు డిసెంబర్ నెలలో జరిగిన ఐ ఎన్ టి ఎస్ ఓ పరీక్షలో సత్తా చాటారు. పట్టణంలోని ఒకటి మరియు రెండు బ్రాంచ్ల విద్యార్థులు ఏడవ తరగతి విద్యార్థి వరుణ్ శివ గ్రాండ్ ప్రైజ్ లాప్టాప్, 6వ తరగతి విద్యార్థిని ఎం భార్గవి,5వ తరగతి విద్యార్థిని ప్రదీప్త మొదటి బహుమతిగా లెనోవా టాబ్ బహు మతులుగా గెలుపొందారు. విద్యార్థుల ఉత్తమ ప్రతిభను స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అభినందించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం విద్యలో రాణించడంతోపాటు పోటీ పరీక్షల్లో కూడా నైపుణ్యత సాధించాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించి విద్యాసంస్థకు, మరియు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆంక్షించారు.. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్స్ టీ .సచిన్, సారిక, చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య, ఏ జీ ఎం రాజు, రాష్ట్ర సమన్వయకర్త జయరాజ్, కరీంనగర్ కోఆర్డినేటర్ ప్రవీణ్, అకాడమిక్ డీన్ బి. శ్రీనివాస్, నిరోషా, ఐపీఎల్ ఇంచార్జ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు



**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల అది కారులు ఆధ్వ ర్యంలో ఈనెల మార్చి 10 నుండి ఏప్రిల్ 9 వరకు 2026 సంవత్సరం జరుగు తున్నటు వంటి ఉచిత పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామంలో బుధవారం 45 తెల్ల జాతి పశువులకు 200 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి ప్రాణాంతకమైందని ఇది వైరస్ వ్యాధి సూక్ష్మ్రతి సూక్ష్మ్రజీవుల వలన పశువులకు ప్రబలి అధిక జ్వరము నోటిలో పొక్కులు పొడవడం సొంగ కారటం మేతమేయలేని లేని స్థితిలో ఉండి పశువులు చనిపోయే ప్రమాదంలో ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఇప్పించుకొని పశువులను కాపాడాలని రైతులకు9 సూచనలు అందజేశారు ఈ కార్యక్రమంలో పొలాస వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ లైవ్ స్టాక్ అసిస్టెంట్లు విశాల్ నరేష్ జ్యోతి ఆఫీస్ సబార్డినేట్స్ రాములు వెంకటమ్మ గంగయ్య రాజు గ్రామ సర్పంచ్ ఎన్ కవిత స్వామి రెడ్డి ఉప సర్పంచ్ ఎడిమల్ల సత్తిరెడ్డి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో ఆర్మ్‌డ్ రిజర్వ్ పాత్ర కీలకం

- జిల్లా ఎస్పీ మహేష్ బి గితే
- మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వృత్తి నైపుణ్యాలు మెరుగుపర్చుకోవాలి

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**







జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్ పోలీసులతో పాటు ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ విభాగం కీలక పాత్ర పోషిస్తూ సమర్థ వంతంగా విధులు నిర్వహి స్తోందని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అభినం దించారు .సాయుధ దళాల వార్షిక పునర్ ఉచ్ఛరణ (మోబి లైజేషన్) ముగింపు కార్యక్ర మంలో భాగంగా బుధవారం పరేడ్ మైదానంలో నిర్వహించిన సాయుధ దళాల సమీకరణ కవాతు కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పోలీస్ అధికారులు, సిబ్బంది తమ వృత్తి నైపుణ్యాలను మరింత మెరుగుపర్చుకోవాలని సూచించారు.శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్ పోలీసులతో పాటు ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగం కూడా ఎంతో సమర్థవంతంగా పని చేస్తోందని, అదే ఉత్సాహంతో భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని సిబ్బందికి పిలుపునిచ్చారు.వార్షిక మోబిలైజేషన్ శిక్షణలో భాగంగా పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఆర్మ్స్ డ్రిల్, లాఠీ డ్రిల్, ఫుట్ డ్రిల్, సెర్మోనియల్ డ్రిల్, గార్డ్ మౌంటింగ్, మాబ్ ఆపరేషన్, ఫైరింగ్, నాకబంది, పికెట్స్, వీఐపీ బందోబస్త్ విధులు, ప్రిసనర్ మరియు క్యాష్ ఎస్కార్ట్ వంటి అంశాలపై శిక్షణ అందించినట్లు తెలిపారు.పోలీస్ ఉద్యోగం ఎంతో బాధ్యతాయుతమైనదని, మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో పోలీసులు తమ వృత్తి నైపుణ్యాలను మర్చిపోకుండా ఎప్పటికప్పుడు గుర్తు చేసుకుంటూ శారీరక దారుఢ్యం కాపాడుకోవాలని ఎస్పీ సూచించారు . ఇందుకు మోబిలైజేషన్ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. వార్షిక శిక్షణలో భాగంగా జిల్లాలో పని చేస్తున్న,అధికారులకు సిబ్బందికి సర్దాపూర్ బెటాలియన్ లో గల ఫైరింగ్ రేంజ్ నందు ఇచ్చే ఫైరింగ్ శిక్షణను జిల్లా ఎస్పీ పర్యవేక్షించారు. అనంతరం ఎస్పీ ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం జరిగింది. ఫైరింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి, రాత పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ప్రశంస పత్రాలు అందజేశారు.ఎస్పీ వెంట అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు సిబ్బంది ఉన్నారు.

# పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- మండల విద్యాధికారి డి. శ్రీనివాస్
- వెల్ది పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం

**మానకొండూర్, ప్రభాతవార్త:**

విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించి తమ ప్రతిభ కనబరచాలని మానకొండూరు మండల విద్యాధికారి డి. శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని వెల్ది ప్రభుత్వ హైస్కూల్ వార్షికోత్సవం, పదోవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం హెచ్ఎం రాపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు, గ్రామ ఉపసర్పంచ్ రుద్రవరం సాయికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే నాణ్యమైన విద్య, క్రమశిక్షణ అందుతుందన్నారు . ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన అనేక మంది విద్యార్థులు తాము చాలా వెనుకబడిన కుటుంబాల నుంచి వచ్చినప్పటికీ 10వ తరగతి అనంతరం చదువు ఆపకుండా కొనసాగించిన వారు మంచి భవిష్యత్ ను నిర్మించుకున్నారు . విద్యార్థులు మీరు కూడా మంచి మార్కులతో 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, గ్రామానికి మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ముందుగా ఏర్పాటుచేసిన



కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ఆటపాటలతో కేరింతలతో పాఠశాల ఆవరణమంతా మార్మోగింది. అనంతరం పాఠశాలకు మొదటిసారిగా విచ్చేసిన మండల విద్యాధికారి శ్రీనివాస్ కు హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానం చేపట్టారు. కార్యక్రమంలో ఏ ఏ పీ సి చైర్ పర్సన్ రుద్రవరం కనకలక్ష్మి, గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకట రమణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రతిభతోనే ఉన్నత శిఖరాలు చేరాలి

**డాక్టర్ వి.నరేందర్ రెడ్డి**

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



ఏ రంగంలోనైనా ప్రతిభతోనే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. సుల్తానాబాద్‌లోని అల్ఫోర్స్ పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు 'అలోహ' పేరిట నిర్వహించిన వీడ్కోలు వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి రాబోయే పదవ తరగతి పరీక్షలను అద్భుతంగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. గత సంవత్సరం సాధించిన 589 మార్కులను గుర్తుచేస్తూ ఈ సంవత్సరం కూడా ఆ మార్కులను అధిగమించి 590కి పైగా మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు.అలాగే విద్యార్థులు భవిష్యత్తులో క్రమశిక్షణతో అత్యుత్తమ విద్యను అభ్యసించి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు బోధించిన ఉపాధ్యాయులను డాక్టర్ వి. నరేందర్ రెడ్డి జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కరీంనగర్ వార్త

# చెస్‌తో విద్యార్థులలో ఏకాగ్రత పెంపొందుతుంది

**-ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



చెస్ ద్వారా విద్యార్థుల్లో ఆలోచన శక్తి ,ఏకాగ్రత పెంపొందుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పేర్కొన్నారు గ్రేటర్ అట్లంట తెలంగాణ సొసైటీ ,చెస్ నెట్వర్క్ వారి ఆధ్వర్యంలో జగిత్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓల్డ్ హైస్కూల్ లో ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు చెస్ బోర్డు లు పంపిణీ చేసిన జగిత్యాల



శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ చెస్ ద్వారా విద్యార్థుల్లో ఆలోచన శక్తి ,ఏకాగ్రత పెరుగుతుంది నేటి యుగం లో విద్యార్థులు సోషల్ మీడియా,మొబైల్ కు బానిస అవుతున్నారు అని చెస్ ,క్రీడలు ఆడడం వల్ల చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉంటారునేటి ప్రపంచంలో మీడియా ను సోషల్ మీడియా డామినేషన్ చేసే స్థితికి వచ్చింది అని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన,మౌలిక సదుపాయాలు కల్పన కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.చదువు తో పాటు క్రీడలు ముఖ్యం. .ఉపాధ్యాయులు,తల్లి దండ్రులు విద్యార్థులను క్రీడల పట్ల ప్రోత్సహించాలి అన్నారు.విద్యార్థులకు చెస్ బోర్డుల్లు పంపిణీ మంచి కార్యక్రమం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్,కౌన్సిలర్ అరవ లక్ష్మీ ,ప్రిన్సిపాల్ చంద్ర కళ, అధ్యక్షులు ఆనంద్ రావు,అమర్నాథ్ రెడ్డి,చెస్ నెట్వర్క్ ఫౌండర్ సుధీర్,గ్రేటర్ అట్లంట తెలంగాణ సొసైటీ అధ్యక్షుడు గంధ్ర వెంకటరమణ రావు,కో ఆర్డినేటర్ సురేష్,వేణు గోపాల్ రావు,కొలగాని సత్యం,మాజీ కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్,రిటైర్డ్ ఏం ఈ ఓ నారాయణ, రహీమ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల కోసం జగిత్యాలలో నూతన ఘాట్ల ఏర్పాటుకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ విన్నపం

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**

తెలంగాణలో త్వరలో జరగనున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని జగిత్యాల నియోజకవర్గంలోని భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ బుధవారం ఆయన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కలిసి, నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో నూతన పుష్కర ఘాట్ల మంజూరు, పాత ఘాట్ల మరమ్మత్తుల కోసం ఒక వినతి పత్రాన్ని అందజేశారు.పుష్కరాల సమయంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని,నియోజకవర్గంలోని రంగసాగర్, మంగేల, చిర్రవేణిగుడెం, రేకులపల్లి, చిన్న కొల్వాయి గ్రామాల్లో కొత్త పుష్కర ఘాట్లను నిర్మించాలని ప్రతిపాదించారు.బోర్నపల్లి కమ్మునూరు గ్రామాల్లో ఇప్పటికే ఉన్న పుష్కర ఘాట్లకు తక్షణమే మరమ్మత్తులు చేపట్టి, భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు.వినతి పత్రాన్ని స్వీకరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సానుకూలంగా స్పందించారు.ఇప్పటికే ప్రభుత్వం పుష్కరాల ఏర్పాట్లపై క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసిందని, జగిత్యాల నియోజకవర్గంలోని ఈ ప్రతిపాదనలను పరిశీలించి తగిన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.గోదావరి తీర ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ పార్టీ నుండి బీఎస్పీలో చేరిన ఆల్ రౌండర్ డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు)...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన ఆల్ రౌండర్ డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) రాజకీయంగా కీలక నిర్ణయం తీసుకొని బిఆర్ఎస్ పార్టీని వీడి బిఎస్పీ పార్టీలోకి చేరాడు. తెలంగాణ ఉద్యమంలో క్రియ శీల పాత్ర వహించి తన కున్న డప్పుకలతో గజ్జగట్టి గంతేసి వేలాది మందిని చైతన్యం చేసిన ఘనత ఆయనది, గతంలో హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయంలో ప్రత్యక్ష రాజకీయ పరిణామాల దృష్ట నాటి నీటిపారుదల మంత్రి హరీష్ రావు సమక్షంలో, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,సూడా చైర్మన్ జి.వి.రామకృష్ణారావు ఆధ్వర్యంలో ప్రగతి భవన్‌లో ఆయన బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాలకు తగిన ప్రాతినిధ్యం లేక పోవడంతో ఆ పార్టీని వీడి బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పి) లో చేరారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యాలయంలో బహుజన సమాజ్ పార్టీలో అధికారికంగా పార్టీ కండువా కప్పి బీఎస్పీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇతర పార్టీలలో ఎన్ని అవకాశాలు ఉన్నప్పటికీ తృప్తి చెందక డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్ ఫలాలు అనుభవించిన ప్రతి ఒక్కరు బహుజన రాజ్యాధికారం కోసం పాటుపడాలని సూచించారు. భారతదేశంలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలపై దాడులు హత్యలు, అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని మండిపడ్డారు, అన్నిటిని నివారించాలంటే బహుజన సమాజ్ పార్టీనీ బలోప్పేత చేయడానికి కృషి చేయాలని సూచించారు. డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతోపాటు సుమారు 50 మంది వివిధ పార్టీలలో పని చేసిన నాయకులు, కవులు కళాకారులు, అభిమానులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి జోనల్ కో ఆర్డినేటర్ దొడ్డి సమ్మయ్య, జిల్లా ఇంచార్జి దొడ్డే శ్రీనివాస్, అసెంబ్లీ ఇంచార్జీ వేల్పుల మల్లేష్, మాజీ కో ఆర్డినేటర్, యంఎల్ఏ యం.పి అభ్యర్తి మారపల్లి మొగిలయ్య, మంద సమ్మయ్య మారపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ వార్త



## ప్రజలు జాగ్రత్తలు వహించాలి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



ఇటీవల కేశవపట్నం మండలం మెట్‌పల్లి గ్రామంలో అంతరాష్ట్ర దొంగల గ్యాంగ్ ద్వారా చోరీ జరిగిందని, వారు ఈ పరిసర ప్రాంతాల్లోనే తిరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ శాఖ ప్రకటించిందని సిఐ కరుణాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈ దొంగలు పరిసర మండలాల గ్రామాల్లో కూడా మళ్లీ చోరీలు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం ఉందని, గ్రామ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, రాత్రి సమయంలో ఇళ్ల తలుపులు, కిటికీలు బాగా లాక్ చేసుకోవాలని, ఇళ్లను ఎక్కువ రోజుల పాటు ఖాళీగా వదిలి వెళ్లకండని, రాత్రి, పగలు సమయంలో అనుమానాస్పద వ్యక్తులు వాహనాలు కనిపిస్తే వెంటనే 100 కు కాల్ చేయాలని అన్నారు. గ్రామంలో కొత్తగా తిరిగే వ్యక్తుల పై జాగ్రత్తగా గమనించండని, మీ గ్రామాల్లో, శివారులో కొత్తగా గుడారాలు వేసుకొని నివసిస్తున్న ఇతర రాష్ట్రాల వ్యక్తులు ఉంటే వారి వివరాలను వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మీ విలువైన నగలను భద్రంగా భద్రపరచుకోవాలని, గ్రామ భద్రత కోసం పక్కింటివారితో పరస్పరం సమాచారం పంచుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని ప్రకటనలో కోరారు.

## మహిళా చైతన్యమే సాధికారత సర్పంచ్ పబ్బు సతీష్..

కమలాపూర్: ప్రభాత వార్త.

మహిళా చైతన్యమే సాధికారత అని పబ్బు సతీష్ కమలాపూర్ సర్పంచ్ అన్నారు. బుధవారం ఉదయం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కమలాపూర్ ఎంపీడీఓ మీటింగ్ హాల్లో నిర్వహించిన మహిళల కోసం పనిచేసే స్థానిక వ్యవస్థల సమన్వయం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళల అభివృద్ధికి, సంక్షేమానికి ఎన్నో కార్య క్రమాలు, అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఆకాశమే హద్దుగా మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, విజ్ఞాన పరంగా ముందడుగు వేశారని, అన్ని రంగాలలో అసమాన ప్రతిభను కనబర్చి దీటుగా రాణిస్తున్నారని అన్నారు. మహిళకు అండగా చట్టాలు, సంస్థలు ఉన్నాయని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మహిళలకు ఉచిత న్యాయ సహాయం అందించి, ఆమెకు చేయూతను అందిస్తుందని అన్నారు. మహిళలు తమ హక్కులు తెలుసుకోవాలని, వాటిని ఉపయోగించుకొని అభివృద్ధి చెందినప్పుడే సాధికారత సాధ్యమని




అన్నారు.సర్వోదయ సంస్థ ట్రైనింగ్ కో ఆర్డినేటర్ వి. ఇందిర మాట్లాడుతూ లింగ నిష్పత్తిలో తేడాకు లింగ వివక్ష కారణం అని, గ్రామాలలో మొదట ఆడపిల్ల పుట్టి, రెండవ సారి గర్భం అని తెలియగానే బయట స్కానింగ్ తీయించుకొని గర్భ విచ్ఛిత్తి చేయించుకుంటున్నారని, అది నేర పూరిత చర్య అని అన్నారు. కుటుంబంలో చిన్నప్పటి నుండి పిల్లల అలవాట్లు, మాటలు పర్యవేక్షణ చేయాలని అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐకేపీ సీసీలు, అంగన్వాడీ టీచర్లు, కార్తీక్ ఉపాధిహామీ పధకం ఏఈ, కమ్యూనిటీ లీడర్స్ ఓదెలు, సరిత, కళ్యాణి, ఈశ్వరి, సర్వోదయ సంస్థ నుండి అక్తర్ సుహాసిని, వివో బి, లు ఆశాలు పాల్గొన్నారు.

## రైతులు పంట మార్పిడి పద్ధతులు పాటించాలి

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



రైతులు పంట మార్పిడి పద్ధతులు పాటించి,రసాయనిక ఎరువుల స్థానంలో సేంద్రియ ఎరువులను ఉపయోగించాలని వ్యవసాయ సంచాలకులు గుండా సునీత అన్నారు. బుధవారం ఇల్లందకుంట మండలం సిరిసేడు. క్లస్టర్ రైతు వేదికలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నూతన వ్యవసాయ విధానాలను రైతులు అలవర్చుకోవాలన్నారు. పచ్చిరొట్ట పంటలు, పప్పు దినుసులు పొలంలో కలియదున్ని జీవన ఎరువులను వాడడం వల్ల భూమి యొక్క కర్బన శాతం పెంచుకోవచ్చునని, పోషకాల లభ్యతను మెరుగుపరుచుకోవచ్చని అన్నారు. జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... రైతులు కృత్రిమ ఎరువుల వాడకాన్ని తగ్గించి సహజ వనరులను ఉపయోగించుకొని సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేస్తూ అధిక దిగుబడులను తక్కువ ఖర్చుతో అధిక లాభాలను పొందాలని అన్నారు. రైతులు జీవన ఎరువులు అయినటువంటి అజొస్పైరులం ఫాస్ఫరస్ బ్యాక్టీరియా, పొటాషియం మోబిలైజింగ్ బ్యాక్టీరియా వంటి సహజ ఉత్పత్తులను వాడి ఎరువుల కృత్రిమ ఎరువులను తగ్గించుకోవడం పంట సంరక్షణకై పంచగవ్య, దశపత్రి కషాయం వేపకషాయము లాంటివి వాడుకోవాలని అన్నారు. మండల వ్యవసాయ అధికారి సూర్యనారాయణ మాట్లాడుతూ... శిలీంద్ర నాశనం ట్రైకోడెర్మాభిరెడ్డి సుడోమోనాస్ వాడకము, వాటి లాభాల గురించి తెలుసుకోవాలన్నారు. అదేవిధంగా వరిలో వచ్చు తెగులు కీటకాలు వాటి సస్యరక్షణ చర్యలు ఉపయోగించవలసిన పురుగుమందులు తెగుల మందుల మోతాదుల గురించి వివరించారు.అదేవిధంగా ఉద్యానవన అధికారి మంజువాని మాట్లాడుతూ ఆయిల్ పంట సాగు వివిధ ఉద్యానవన పంటల మీద గల సబ్సిడీ వివరాలను సాగు వివరాలు రైతులకు తెలియపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆత్మ బిటిఎం స్రవంతి, ఏఈఓలు మమత, రాకేష్, రవళిక సంపత్ సిరిసేడు గ్రామ సర్పంచ్ రేనుకుంట్ల శ్యామలకుమార్ , మర్రివానిపల్లి సర్పంచ్ మర్రి శ్రీనివాస్ రెడ్డి ఉపసర్పంచ్ నవీన్, భోగంపాడు ఉపసర్పంచ్ కాసం శ్రీనివాస్ రెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కవితక్క దీక్షకు తెలంగాణ ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు మద్దతు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



ప్రభుత్వము భూదాన భూములలో నివసిస్తున్న ఇల్లు లేని నిరుపేద ప్రజల ఇళ్లను అన్యాయంగా కూల్చేసి రాజకీయ బడా నాయకులకు ధార దత్తం చేయడం కోసమే స్థానిక జిల్లా కలెక్టర్ పనిచేస్తున్నట్లు కనిపిస్తుందని, ఇట్టి విషయంపైన ఖమ్మంలో వెలుగుమట్ల ఇల్లు లేని పేద ప్రజల కోసం ప్రజాసామికంగా పోరాటం చేస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్క ని, డాక్టర్ విశారదన్ మహారాజ్ ను పోలీసులు అరెస్టు చేయడానికి తమ సంఘం వ్యతిరేకిస్తుందని తెలంగాణ ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు పేర్కొన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... పేదల పక్షాన నిలబడి పోరాడుతున్న తెలంగాణ జాగృతి అధినేత్రి కవితక్క ధైర్యానికి, నిబద్ధతకు మనమందరం సెల్యూట్ చేయాలన్నారు. అరెస్ట్ చేసినా వెనక్కి తగ్గనని, బాధితులకు న్యాయం జరిగే వరకు నా దీక్ష ఆగదు అని కవితక్క చెప్పడం ఆమె ప్రజల పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనం అని అన్నారు. వెలుగుమట్లలో ఇళ్ల కూల్చేసి బాధితులను రోడ్డున పెట్టిన ప్రభుత్వం వెంటనే దిగివచ్చి అదే చోట వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలనీ, అలాగే ఇందిరమ్మ ఇండ్లు కట్టించి వారికి న్యాయం చేయాలన్నారు. కవితక్క పోరాటం ఒక వ్యక్తి కోసం కాదు.. అది బాధితుల గుండె నొప్పి కోసం, వారి భవిష్యత్తు కోసం అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని, అప్పటి వరకు ఈ పోరాటం ఆగదు, ఈ దీక్ష ఆగదు, న్యాయం జరిగే వరకు కవితక్క కు తెలంగాణ ఆదివాసి జాగృతి అండగా ఉంటుందని తెలియజేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి తమ సంఘం సిద్ధంగా ఉందని లోకిని రాజు పేర్కొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్సై...

వీణవంక,ప్రభాత వార్త:

వీణ వంక మండలం హిమ్మత్ నగర్ గ్రామ శివారులోని రెడ్డిపల్లి ...పోతిరెడ్డిపల్లి జంక్షన్ కలిసే దగ్గర గ్రామ పంచాయతీ పాలక వర్గం వేసవి కాలంలో రహదారి ప్రయాణీకుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా,దీనికి బుధవారం స్థానిక ఎస్సై ఆవుల తిరుపతి ముఖ్య అతిథిగా హాజరై గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్,ఉప సర్పంచ్ మ్యాక శ్రీనివాస్లతో పాటు వార్డు సభ్యులతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమములో మాజీ ఎంపీటీసీ నల్ల మమత తిరుపతి రెడ్డి , వార్డు సభ్యులు వెంకన్న,రమేష్,రవీందర్,స్వప్న,నవ్య,ర మా,వినోద లతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

### రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్ గ్రామంలోని రాధాకృష్ణ పంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని తీసుకున్నారని మంత్రి అన్నారు. 10 శాఖల అధికారులు సమన్వయం చేసుకొని 99 రోజుల్లో ప్రజల సమస్యలను పరిష్కరించాలని మంత్రి ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నాలుగు గ్యారంటీలు అమలు చేస్తున్నామని రానున్న రోజుల్లో మరో రెండు హామీలను అమలు చేస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని ఎస్సీ , ఎస్టీ ,బీసీ మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు.



ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి వివరించారు. విద్యార్థులకు చదువుకు ఏలాంటి ఇబ్బందులు రాకుండా వచ్చే బడ్జెట్ లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించి గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు విడుదలకు కృషి చేస్తామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని మంత్రి సూచించారు. పెద్దపల్లి జిల్లాలోని సాగునీటి సమస్యల పరిష్కారానికి మంత్రి శ్రీధర్ బాబు గారితో కలిసి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో ఒక సమావేశం ఏర్పాటు చేసి పెండింగ్ పనులు పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో పాటు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, రామగుండం కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి,మున్సిపల్ చైర్మన్లు నూగిల్లా మల్లన్న,ఒడ్నాల శ్రీనివాస్ తో పాటు కౌన్సిలర్స్, సర్పంచులు పాల్గొన్నారు.

## హంగులు కాదు.. సేవే నిజమైన వేడుక

### మాజీ జెడ్పీటిసి,మాజీ ఎంపీపీ ఐల రమేష్



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**హంగులు, ఆర్భాటాలకు దూరంగా పేదలకు సేవ చేయడమే నిజమైన వేడుక అని సుల్తానాబాద్ మండల మాజీ జెడ్పీటిసి, మాజీ ఎంపీపీ ఐల రమేష్ అన్నారు. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన కందుకూరి పద్మ ప్రకాశ్ రావు (పెద్దన్న) దంపతుల కుమారుడు కందుకూరి సాయినిఖిల్ అఖిల (యూఎస్ఏ) దంపతుల 3వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక మానసిక వికలాంగుల కేంద్రంలో వికలాంగులకు అన్నదానం,పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐల రమేష్ మాట్లాడుతూ పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు వంటి సందర్భాల్లో ఖర్చులు చేసి ఆర్భాటంగా జరుపుకోవడం కంటే పేదలకు, మానసిక వికలాంగులకు సహాయం చేయడం సమాజానికి మేలు చేస్తుందని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను పెంపొందిస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా జానీ మియా అనే వికలాంగుడికి వాకర్‌ను అందజేశారు. కార్యక్రమాన్ని నిర్వహించిన కుటుంబ సభ్యులను ఐల రమేష్ అభినందిస్తూ, వారి సేవాభావం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కందుకూరి ప్రకాష్ రావు (పెద్దన్న), సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, అమిరిశెట్టి తిరుపతి, కుమార్ కిషోర్, యేల్ల రాజు, నోముల శ్రీనివాస్ రెడ్డి, పేగడ పరుశురాములు, పూసాల రామకృష్ణ, ఏగ్రోజు వేణు, యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినుల నైపుణ్యానికి వీహబ్ శిక్షణ

### 100 శాతం ప్లేస్మెంట్ లక్ష్యం



**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినుల ఉద్యోగ సాధనలో వీహబ్ శిక్షణ ఎంతో దోహదపడుతుందని కళాశాల యాజమాన్యం పేర్కొంది. జాబ్ రెడీనెస్ శిక్షణలో భాగంగా వీహబ్ నిపుణులు సూహిత విద్యార్థినులకు పలు సూచనలు చేశారు. 100 శాతం ప్లేస్మెంట్ లక్ష్యంగా కళాశాల ప్రణాళికలు సిద్ధం చేసిందని ప్రిన్సిపల్ డాక్టర్ టి. శ్రీనివాస్ తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థినులకు మెరుగైన శిక్షణ అందుతుందని డైరెక్టర్ ఎ. నవత వివరించారు. ఈ వారం రోజుల శిక్షణ తరగతులు యువతుల కెరీర్ కు దిశానిర్దేశం చేస్తాయని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్, కన్నం వెంకటేశ్వర్లు, అనిల్, రమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల పోషణ బాధ్యత పిల్లలదే కలెక్టర్ స్పష్టం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తల్లిదండ్రులను నిరక్ష్యం చేసే పిల్లల పట్ల కఠినంగా వ్యవహ రిస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు. సీనియర్ సిటి జన్ల సంరక్షణ చట్టం అమ లులో భాగంగా జిల్లాలో ఇప్పటివరకు 166 కేసులను పరిష్కరించామని ఆయన వివరించారు. వయో వృద్ధులు తమ ఫిర్యాదులను నేరుగా కలెక్టర్ వద్దకు కాకుండా, ముందుగా సంబంధిత ఆర్‌డీఓ కార్యాలయంలో నమోదు చేయాలని స్పష్టం చేశారు. తాజాగా కొట్టె రాజయ్య అనే 96 ఏళ్ల వృద్ధుడి కేసులో కలెక్టర్ జోక్యం చేసుకుని, ఆయన పిల్లలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. భూమి అమ్మకం ద్వారా వచ్చే డబ్బును వృద్ధుడి పేరు మీద బ్యాంకులో జమ చేయాలని ఆదేశించడంతో పాటు, పోషణ బాధ్యత పిల్లల దేనని తేల్చి చెప్పారు. నిబం ధనలు పాటిం చని వారిపై చట్టప రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## పిల్లలు పుస్తకాల్ని ఇష్టపడి చదవాలి: ఎంఈఓ మహేష్



**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:** విద్యార్థిని విద్యార్థులు పుస్తకాలను ఇష్టపడి చదవాలని, అప్పుడే వారికి చదువు వస్తుందని మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ అన్నారు. బుధవారం ఆయన మండలం లోని గంగారం గ్రామపంచాయతీ పరిధి ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు అనంతరం పిల్లలతో విద్యాభ్యాసాల గురించి ముచ్చటించారు. పాఠశాల పిల్లల చేత పాఠ్యపుస్తకాలను చదివించారు పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయులకు విద్యార్థులకు చదువుతోపాటు మంచి క్రమశిక్షణ కూడా అందించాలని వారిని కోరారు ప్రైవేటు పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాల మెరుగని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని గ్రామ ప్రజలను తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, ఉపాధ్యాయినులు మంద శ్రీవాణి, ఎడ్ల స్రవంతి, విద్యార్థినీ, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

## ఈ నెల 16న కలెక్టరేట్ వద్ద సీపీఐ మహాధర్నా

### భారీగా తరలిరావాలని పిలుపు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఈ నెల 16న సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నేతలు ప్రకటించారు. హైదరాబాద్‌లోని మగ్దూం భవన్‌లో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో జిల్లాలోని పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు చేయాలని నిర్ణయించినట్లు నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్‌పై జరుపుతున్న యుద్ధాన్ని ఖండిస్తూ, దేశంలో నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు నిరసనగా ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు మెమోరాండం అందజేస్తామన్నారు. పార్టీ శ్రేణులు, ప్రజాసంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.




## హంగులు కాదు.. సేవే నిజమైన వేడుక

### మాజీ జెడ్పీటిసి,మాజీ ఎంపీపీ ఐల రమేష్



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**హంగులు, ఆర్భాటాలకు దూరంగా పేదలకు సేవ చేయడమే నిజమైన వేడుక అని సుల్తానాబాద్ మండల మాజీ జెడ్పీటిసి, మాజీ ఎంపీపీ ఐల రమేష్ అన్నారు. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన కందుకూరి పద్మ ప్రకాశ్ రావు (పెద్దన్న) దంపతుల కుమారుడు కందుకూరి సాయినిఖిల్ అఖిల (యూఎస్ఏ) దంపతుల 3వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక మానసిక వికలాంగుల కేంద్రంలో వికలాంగులకు అన్నదానం,పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐల రమేష్ మాట్లాడుతూ పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు వంటి సందర్భాల్లో ఖర్చులు చేసి ఆర్భాటంగా జరుపుకోవడం కంటే పేదలకు, మానసిక వికలాంగులకు సహాయం చేయడం సమాజానికి మేలు చేస్తుందని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను పెంపొందిస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా జానీ మియా అనే వికలాంగుడికి వాకర్‌ను అందజేశారు. కార్యక్రమాన్ని నిర్వహించిన కుటుంబ సభ్యులను ఐల రమేష్ అభినందిస్తూ, వారి సేవాభావం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కందుకూరి ప్రకాష్ రావు (పెద్దన్న), సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, అమిరిశెట్టి తిరుపతి, కుమార్ కిషోర్, యేల్ల రాజు, నోముల శ్రీనివాస్ రెడ్డి, పేగడ పరుశురాములు, పూసాల రామకృష్ణ, ఏగ్రోజు వేణు, యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానంతో ఇద్దరికి వెలుగు

### ఎన్టీపీసీ,ప్రభతవార్త:



నేత్రదానం మహా పుణ్యకార్యమని గోదావరిఖని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డి. మాధవరావు, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి పేర్కొన్నారు. ఎన్టీపీసీ కృష్ణానగర్‌కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ జక్కం మారుతి సతీమణి ప్రేమలత ఈ నెల 1న అకాల మరణం చెందగా, బుధవారం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రేమలత నేత్రాలను దానం చేసి ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించిన కుటుంబ సభ్యులను అభినందించారు. అనంతరం జక్కం మారుతి కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ తరఫున అభినందన పత్రం అందజేశారు.కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా జర్నలిస్టు సంఘం ఎథిక్స్ కమిటీ కోకన్వీనర్ పందిళ్ల శ్యామ్ సుందర్, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు పూదరి కుమార్, సీనియర్ జర్నలిస్టులు జక్కం సత్యనారాయణ, రాంశంకర్, అఖిల గాండ్ల రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి కూతురు లక్ష్మణ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు వెంకట్రాజం, ప్రతినిధి నూడిగొండ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకల్వలలో వాటర్ ట్యాంక్ శుభ్రత

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** పెద్దకల్వల గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే లక్ష్యంతో గ్రామపంచాయతీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామంలోని వాటర్ ట్యాంక్‌ను పూర్తిగా శుభ్రపరిచి, నీటిని శుద్ధి చేసేందుకు బ్లీచింగ్ పౌడర్ కలిపారు. సర్పంచ్ నర్ల కనకమ్మ పోలురాజు, ఉపసర్పంచ్ పర్స లక్ష్మీ శంకర్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. వేసవిలో అంటువ్యాధులు వ్యాపించకుండా ఉండేందుకు ముందుజాగ్రత్తగా ట్యాంక్‌లను శుభ్రం చేయించామని సర్పంచ్ తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

చొప్పదండి వార్త

# మహిళ సంక్షేమానికి పెద్ద పీట

**మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక, రాజకీయ శక్తిగా ఎదగాలి**

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



గంగాధర,ప్రభాత వార్త :

తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. బుధవారం గంగాధర మండలంలోని కొండన్న పల్లి, హిమ్మత్ నగర్, చిన్నాచంపల్లి, ఉప్పరమల్యాల, గోపాలరావుపల్లి, ఇస్లాంపూర్, వెంకటాయపల్లి, కొండాయపల్లి, చర్లపల్లి(ఆర్), ర్యాలపల్లి, లింగంపల్లి గ్రామాల్లో ఒక కోటి పది లక్షల రూపాయలతో నిర్మిస్తున్న మహిళా సంఘ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఇస్లాంపూర్ లో ఎల్లమ్మ దేవాలయం ప్రహరీ గోడ, సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ప్రభుత్వ పథకాలన్నీ మహిళలే కేంద్రంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలన్నీ మహిళల పేరుతోనే అమలవుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ప్రగతి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దమ్మని రాము, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, రెండ్ల శ్రీనివాస్, బిర్ల ఆనందం, గుడి రజిని ప్రవీణ్, బారజు ప్రభాకర్ రెడ్డి, బాసవేణి శ్రీనివాస్, అరె తేజ శ్రీ రాజశేఖర్, దాసరి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎస్సై నరేష్ రెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని ప్రధాన రహదారి మార్గంలో చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రంను చొప్పదండి ఎస్సై నంది రెడ్డి నరేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది మిత్రులు కలిసి గత 6 సంవత్సరాలుగా ఇలాంటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతున్నదని, నిత్యం పరిసర గ్రామాల నుంచి చొప్పదండి పట్టణానికి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని, వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. అనంతరం కార్యక్రమంలో ఓదెల రాజయ్య జ్ఞాపకార్థం 300 మందికి మజ్జిగ పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో చేయుత వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జిట్టా కుమార్, మహేసుని మల్లేశం, మహమ్మద్ చాంద్ పాషా, చిట్యాల శ్రీకాంత్,ఓదెల రవికాంత్, ఎలిగేటి చంద్రశేఖర్, పిట్టల మహేష్,కోటగిరి ప్రశాంత్,రాజు, సునిల్ , శేఖర్ యువకులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘం పాలకవర్గానికి సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని గీత విద్యాలయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పురపాలక సంఘం నూతన పాలకవర్గానికి ఘనంగా సన్మానం చేశారు ఈ మేరకు పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో వారు పాల్గొనగా వారికి ఘనంగా సన్మానం చేశారు మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్ లతోపాటు పలువురు పాలకుర్తి సభ్యులకు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి గీత విద్యాలయం చైర్మన్ గుర్రం ఆనందారెడ్డి డైరెక్టర్ లింగారావు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి

## భవనాల నిర్మాణాలకు ప్రొసిడింగ్ అందించిన ఎమ్మెల్యే సత్యం

రామడుగు ప్రభాతవార్త :

రామడుగు మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్నఅంబేద్కర్ సంఘం భవనం మిగులు పనుల కోసం 5లక్షలు ,విశ్వబ్రహ్మణ సంఘ భవనం మిగులు పనుల కు 5లక్షలు రూపాయల నిదులకు సంభందించిన ప్రొసిడింగ్ పత్రాలను డిసిసి జిల్లా అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కుల సంఘాల అధ్యక్షులకు అందించారు. ఈకార్యక్రమంలో మాజి ఎంపిపి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జవ్వాజి హరిష్, పార్టీ మాజీ మండలధ్యక్షుడు బొమ్మరవేణి తిరుపతి,దేశరాజుపల్లి మాజి సర్పంచ్ కోల రమేష్ గ్రామ శాఖ అధ్యక్షులు కర్ణ శ్రీను మాజి కో అప్షన్ సభ్యులు సల్లాఉద్దిన్, మైనర్టీ సేల్ మండల అధ్యక్షులు అసిఫ్ నాయకులు జెట్టిపెల్లి వీరయ్య, నీలం చిన్న ఆంబేద్కర్ సంఘం మరియు విశ్వ బ్రహ్మణ సంఘం అధ్యక్షులు పెద్దమనుషులు యువకులు తదితరులు పాల్గోన్నారు.



## సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సత్యం

**ఎల్లమ్మ పట్నాలకు హాజరైన మేడిపల్లి సత్యం**

రామడుగు ప్రభాతవార్త :



రామడుగు మండలంలోని వెలిచాల గ్రామంలో సుడానిధుల నుండి 20 లక్షల నిధులతో సిసి రోడ్ల పనులకు డిసిసి అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న ఎల్లమ్మ తల్లి పట్నాల సందర్భంగా ఎల్లమ్మ ఆలయానికి వెళ్లి దర్శించుకోని మొక్కులు చెల్లించారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే కోడూరు సత్యనారాయణ గౌడ్ రాష్ట్ర మహిళ కమిషన్ చైర్మెన్ నేరెళ్ళ శారద గ్రామ సర్పంచ్ వీర్ల నర్సింగరావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరిష్ సర్వారెడ్డిపల్లి సర్పంచ్ కర్బూజా తిరుపతి గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## పోచమ్మ ఆలయానికి విద్యుత్ వెలుగులు కల్పించిన సర్పంచ్

మల్యాల /ప్రభాతవార్త

మల్యాల మండలం గుడి పేట గ్రామం లోని గ్రామ ఇలవేల్పు పోచమ్మ గుడి కి విద్యుత్ సరఫరాకు నోచుకోకపోవడం తో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ ఇట్టిరెడ్డి శ్వేత అంజిరెడ్డి ఆలయానికి విద్యుత్ వెలుగులు తెప్పించారు, పోచమ్మ ఆలయానికి ఎంతో మంది భక్తులు వచ్చి దర్శనం చేసుకోవడంతో పాటు ప్రతి సంవత్సరం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ విద్యుత్ సౌకర్యం లేక భక్తులు అనేక అవస్థలు పడ్డారు, దీంతో సర్పంచి శ్వేత అంజిరెడ్డి ఆలయానికి అవసరమైన విద్యుత్తు స్తంభాలను తెప్పించి బుధవారం విద్యుత్తు కనెక్షన్ ప్రారంభించారు, ఎన్నో ఏళ్లుగా ఆలయం కరెంటు లేక చీకట్లో ఉన్న ఆలయానికి స్తంభాలు వేయించి విద్యుత్ సరఫరా కల్పించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు, మోహన్, ప్రశాంత్ ,బక్కయ్య, భూమయ్య, రజత, రేణుక, వంగపల్లి రాయమల్లు పాల్గొన్నారు,



## తిరుపతిలో వివాహ వార్షికోత్సవ వేడుకలు

చొప్పదండి,ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని రెండవ వార్డు కౌన్సిలర్ కొట్టే సునీత అశోక్ దంపతుల 26వ వార్షికోత్సవ వేడుకలు ఆంధ్రప్రదేశ్లోని తిరుమల తిరుపతి దేవస్థానంలో వెంకటేశ్వరుని దర్శనం చేసుకుని నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా 25 వసంతాలు పూర్తిచేసుకుని 26వ సంవత్సరంలోకి అడుగుతున్న సందర్భంగా కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరుని దైవదర్శనం చేసుకుని పలు సామాజిక సేవ కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు చొప్పదండి పట్టణ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థించారు

## పలు వార్డులలో పారిశుద్ధ్య పనులు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని పలు వార్డులలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా పలు వార్డులలో పారిశుద్ధ్య పనులను నిర్వహించారు విన్నరకు పట్టణంలోని నాలుగో వార్డు ఐదో వార్డులలో కార్యక్రమాలను చేపట్టారు ఈ సందర్భంగా పలు హోటల్లో వసతులను ఆహార పదార్థాల ను పరిశీలించారు. మున్సిపల్ చైర్పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ కౌన్సిలర్లు కన మల్ల రాజశేఖర్ వడ్లూరి అనూష శ్యామ్ కుమార్ మున్సి పల్ కమిషనర్ తోడేటి మనోహర్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం అంజయ్య ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శివాని మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శనం చేసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు

రామడుగు ప్రభాత వార్త :

రామడుగు మండలం వెలిచాల గ్రామంలో అత్యంత వైభవముగా జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు, సిద్ధోగం (పట్నాల) మరియు మతమ్మ తల్లి బోనాలకు బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వీర్ల వెంకటేశ్వరరావు హాజరై అమ్మవారిని కొబ్బరికాయ కొట్టి దర్శనం చేసుకున్నారు, అనంతరం గౌడ కులస్తులు వారిని శాలువాతో సత్కరించడం జరిగింది,వారి వెంట తదితర నాయకులు ఉన్నారు.

# సమాజంలో శాంతి విలువలను పెంపొందించడంలో పాస్టర్లు కీలక పాత్ర

## - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:





సమాజంలో శాంతి విలువలను పెంపొందించడంలో పాస్టర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. జిల్లా పాస్టర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం గ్రామంలోని శ్రీ కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మతపరమైన సేవల తోపాటు సమాజానికి ఉపయోగపడే విధంగా పాస్టర్లు ప్రజల్లో మచి మార్పు తీసుకు రావడానికి కృషి చేయాలని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగ ఆఉండి అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. వేములవాడలో రూ.1.30కోట్లతో క్రిస్టియన్ భవన్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో క్రిస్మస్ సందర్భంగా రిజిస్టర్ అయిన చర్చిలకు ఆర్థిక సహాయం అందించారని తెలిపారు.

# డిజిటల్ లావాదేవీలను సద్వినియోగం చేసుకోవాలి

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ విజయ్




**చందుర్తి ప్రభాతవార్త:** తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పరిధిలో ఖాతాదారులు డిజిటల్ లావాదేవీలను సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ గుడిసె విజయ్ అన్నారు, చందుర్తి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలో నర్సింగాపూర్ గ్రామంలో డిజిటల్ బ్యాంకు సేవలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ సందర్భంగా మేనేజర్ విజయ్ మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యంగా డిజిటల్ లావాదేవీలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు, రైతులకు వ్యవసాయ రుణాలు, గృహ నిర్మాణ రుణాలు, మహిళా సంఘాలకు పావుల వడ్డీ రుణాలతో పాటు, వడ్డీ లేని రుణాలను అందజేయడం జరుగుతుందన్నారు, అలాగే దీర్ఘకాలిక ఋణాలు అందిస్తున్నట్లు తెలిపారు,ఫోన్ పే, ఓటిపిల ద్వారా మోసాలను అరికట్టాలన్నారు, వ్యవసాయ రుణాలు సకాలంలో చెల్లించాలని కోరారు,. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు, ఈ కార్యక్రమంలో జగిత్యాల రీజినల్ కార్యాలయం ఎఫ్ఐ. ప్రవీణ్ , సర్పంచ్ మరాటి మల్లిక్ ఉప సర్పంచ్ జీవన్ రెడ్డి, వార్డు సభ్యులు చింతకుంటబాపయ్య, మిడిదొడ్డి పద్మ, బ్యాంకు అకౌంట్ నీత, గంగా శేఖర్, అజయ్ నాయకులు బైరగోని రమేష్ సిబ్బంది లత,పద్మ, భాగ్య, గంగరాజు వినియోగదారులు పాల్గొన్నారు.

# ఘనంగా వీడ్కోలు సంబరాలు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:




వేములవాడ రూరల్ మండలంలోని నూకలమర్రి గ్రామం లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించడం జరి గింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాఠశాల హెడ్మాస్టర్ బూర సదానందం మరియు ఉపా ధ్యాయ బృందం పాల్గొన్నారు ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి ఖర్చు చదువుకున్న మనము ఈరోజు వీడ్కోలు కార్యక్రమం తర్వాత పదవ తరగతి పూర్తి చేసుకునేందుకు సాగడం జరుగుతుంది గత ఐదు ఆరు సంవత్సరాలుగా వారి యొక్క అనుభవాలను తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం జరిగింది ఈ సందర్భంగా కల్చర్ ప్రోగ్రామ్స్ కూడా నిర్వహించడం జరిగింది పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర సదానందం మాట్లాడుతూ గత ఐదు సంవత్సరముల నుండి చదువుకున్న మనము ఈరోజు వీడ్కోలు కార్యక్రమం తర్వాత 10వ తరగతి పూర్తి చేసుకునీ ముందుకు సాగడం జరుగుతుంది . ఐదారు సంవత్సరాలుగా వారి యొక్క తీపి జ్ఞాపకాలు గుర్తుచేసుకోవడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర సదానందం మాట్లాడుతూ విద్యార్థులు అందరూ 100శాతం పాస్ అవుతారని నమ్మకం ఉంది పాసైన తర్వాత తల్లిదండ్రులు వారి యొక్క కల లక్ష్యాలను విద్యార్థులు నెరవేర్చాలని తద్వారా గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ అశోక్ బియ్యాని గణేష్ రజిని మహేష్ జ్యోతి వెంకటేష్ కమలాకర్ రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు

# ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముందుంటా: సర్పంచ్ అరవిందరావు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



ప్రజల సమస్యలు పరిష్కరించడంలో తాను ఎల్లవేళల ముందు ఉంటానని సర్పంచ్ జలగం అరవిందరావు అన్నారు. బుధవారం మండలంలోని కొలనూరు గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామసభ సర్పంచ్ అరవిందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము పాలకవర్గం మగ్గాలు చేపట్టినప్పటి నుండి రెండోసారి గ్రామసభ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని, మండలంలోని కొలనూరును ఆదర్శంగా నిలిపేలా శాయశక్తుల కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ బిట్ల బాబు, వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి, మహిళా సంఘ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

## ఎన్గల్‌లో మహిళా సంఘ భవనానికి భూమి పూజ

చందుర్తి ప్రభాతవార్త:



మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఐకెపి అధికారులు అన్నారు, చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో ఈజీఎస్ ఆధ్వర్యంలో మంజూరైన రూపాయలు 10 లక్షలతో మహిళ సంఘ భవన నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ భవనం నిర్మాణం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సంఘ భవనానికి నిధులు మంజూరు చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు గ్రామ మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అసినిపర్తి శోభ,సిసి రామ చంద్రం, వివో ఏ మమత, మాజీ ఉప సర్పంచ్ కుసుంబ జనార్ధన్, నాయకులు సత్తయ్య, అజయ్, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

# రేణుక ఎల్లమ్మ తల్లి సిద్ధోగంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ పరిధిలోని నాంపల్లిలో గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఎల్లమ్మ తల్లి సిద్ధోగంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, మున్సిపల్ కౌన్సెలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గౌడ సంఘం సభ్యులున్నారు.

# అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం మర్రిగడ్డ ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు గ్రామ సర్పంచ్ దూది మనిషా శ్రీనివాసరెడ్డి అన్నప్రాసన చేశారు,ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన, జన్మదిన వేడుకలు, అక్షర బ్యాసం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.చిన్నారులు, గర్భవతులు, బాలింతలు అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు, అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య లక్ష్మి కమిటీని సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు విజయ కమిటీ సభ్యులు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# పట్టాల పంపిణి అవకతవకలపై విచారణ

## -ఎంపీఓ ఆరిఫ్



కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:

గ్రామంలో పంపిణి చేసిన ఇళ్ల పట్టాల పంపిణీలో జరిగిన అవకతవకలపై ఎంపీవో ఆరిఫ్ విచారణ చేపట్టినట్లు తెలిపారు.బుధవారం మండలంలోని కొలనూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో దొంగతనంలో ఇచ్చిన ఇండ్ల పట్టాల పంపిణీలో అవకతవకలు జరిగినట్లు స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్ల స్థలాల పంపిణీలో చోటుచేసుకున్నాయని స్థానికులు ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశాలతో విచారణ చేశామన్నారు. పూర్తిస్థాయిలో రెవెన్యూ శాఖకు ఇళ్ల స్థలాల పై అవగాహన ఉంటుందని, దీనిపై సమగ్ర విచారణ చేయాలని తహసిల్దార్ కు నివేదిక సమర్పిస్తామన్నారు. 25 ఏళ్ల క్రితం పంపిణీ చేసిన ఇళ్ల స్థలాల పట్టాల పై ఇప్పుడు విచారణ చేపట్టడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం

**మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్**

మంథని ప్రభాతవార్త;



మైనార్టీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అంకిత భావంతో కృషి చేస్తుందని మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ అన్నారు . బుధవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఆయన మాట్లాడారు. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మంథని మున్సిపల్ పరిధిలో రూ. 2.90 కోట్లు మంజూరు అయినాయని తెలిపారు. రానున్న రోజుల్లో మైనార్టీల సంక్షేమ కోసం మున్సిపల్ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. మత సామరస్యానికి ప్రతీక పవిత్రమైన రంజాన్ పండుగ అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా అదనపు కలెక్టర్ వేణు పాల్గొన్నారు. ముందస్తుగా ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అనంతరం ముస్లిం మత పెద్దలకు చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, అదనపు కలెక్టర్ వేణు, మున్సిపల్ పాలకవర్గం ముస్లిం మత పెద్దల చేత ఉపవాస దీక్షలను విరమింప చేశారు. ప్రశాంతమైన వాతావరణంలో ముస్లిం సోదరులు పండుగ జరుపుకోవాలని ఆయన పేర్కొన్నారు. ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదనపు కలెక్టర్ వేణు మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో పండుగ జరుపుకోవాలని సూచించారు. ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ రెడ్డి, మంథని తహసిల్దార్ అరిఫుద్దిన్, మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, తెలంగాణ విద్యుత్ కేంద్రం మండల కమిటీ సభ్యులు శశిభూషణ్ కాచే, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ వనకంటి చంద్రశేఖర్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్, మైనార్టీ నాయకులు జమీల్ అహ్మద్, ఏజాజ్, ఖాజా మొయినద్దీన్, మైనార్టీ మహిళ నాయకురాలు ఆయేషా, మెప్మ సీఈఓ లావణ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి ఆరేళ్లి కిరణ్ గౌడ్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## మహాధర్నాను విజయవంతం చేయండి

**ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న**

రామగిరి ప్రభాతవార్త:



నాలుగు లేబర్ కోడుల రద్దుకై జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మార్చి 16న జరిగే మహాధర్నను విజయవంతం చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పటేల్ పిలుపునిచ్చారు. బుధవారం ఆర్ జి 3 ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ కమ్యూనిటీ హాల్ హౌస్ కీపింగ్ గెస్ట్ హౌస్ కార్మికుల సెక్షన్ లో సమావేశాలు నిర్వహించి లేబర్ కోడ్స్ రద్దుకై మార్చి 16 న పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నా తోపాటు మార్చి 23 హైదరాబాద్ ఆర్ ఎల్ సి ఆఫీసు వద్ద జరిగే మహా ధర్నా జయప్రదం చేయాలని కోరుతూ ధర్నా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టీ యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న పటేల్ మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటి నుంచి నాలుగు లేబర్ కోడుల బిజెపి ప్రభుత్వం అమలుకు చేయబోతున్నదనీ మోదీ ప్రభుత్వం తెచ్చిన ఈ ప్రమాదకర నాలుగు లేబర్ కోడుల రద్దుకై నిరంతర పోరాటానికి సిద్ధం కావాలని ఇందులో భాగంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మార్చి 16న జరిగే మహాధర్నా ను అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎం లక్ష్మి , ఎస్ ఒదమ్మ ,ఆర్ రాధ, కే లక్ష్మి ,సదానందం, రమేష్, వెంకటేష్ ,రవి, సత్తయ్య, లక్ష్మి, శ్రీనివాస్, వెంకటేష్ ,నగేష్, రాజలక్ష్మి, శాంతమ్మ ,పద్మ ,విజయ, సరోజన, కనగలక్ష్మి ,స్వప్న, రాజేశ్వరి. తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థి దశ జీవితంలో చాలా కీలకమైనది

**ఆర్ జి 3 జీఎం సుంకర మధుసూదన్**

రామగిరి ప్రభాతవార్త:



పదవ తరగతి విద్యార్థి దశ జీవితంలో చాలా కీలకమైనదని విద్యార్థులు ఆశయ సాధన కోసం మంచి ప్రణాళికతో ముందుకెళ్లాలని రామగుండం ఆర్ జి 3 జీఎం సుంకర మధుసూదన్ అన్నారు. బుధవారం రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశం పాఠశాల హెచ్ఎం శైలజ అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీఎం సుంకర మధుసూదన్ హాజరై మాట్లాడారు.విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలు కలిగి ఉండి ఇష్టపడి చదివి భవిష్యత్తులో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.పదవ తరగతి విద్యార్థి దశ జీవితంలో చాలా కీలకమైందని ఈ దశలోనే ప్రతి విద్యార్థికి ఒక స్పష్టమైన వైఖరి కలిగి ఉండాలని , ఒక ఉన్నతమైన ఆశయం కూడా కలిగి ఉండాలని, ఆ ఆశయ సాధన కోసం మంచి ప్రణాళిక రచించుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పాఠశాలకు 10 కంప్యూటర్లు, పాఠశాల ఆవరణలో ఆరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా జీఎంను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంథని చంటి, ఉప సర్పంచ్ రేణుక కుమార్, మండల విద్యాధికారి కొమురయ్య, ఏ ఏ పీసీ చైర్ పర్సన్ చంద్రకళ, వార్డు సభ్యులు శ్రీనివాస్, కిరణ్ మరియు ఉపాధ్యాయులు రామ్ కిషన్ రావు, పద్మజ, శ్రీనివాస్ సంపత్ కుమార్, గీతారాణి ,మంగ, శ్రీదేవి , స్వరూప, పిటి శ్రీనివాస్, రాజ కొమురయ్య పాల్గొన్నారు.

## మార్నింగ్ క్రికెటర్స్ అధ్యక్షుడిగా నారాయణ



**మంథని ప్రభాతవార్త:**మంథని కాలేజ్ గ్రౌండ్ లో మార్నింగ్ క్రికెటర్స్ అధ్యక్షుడిగా లింగం నారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం కళాశాల మైదానంలో జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా రాజేంద్ర పటేల్ , కోశాధికారిగా ఆర్ కే.యాదవ్, సలహాదారుడు గా డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఉప సలహాదారుడు గా ఆకుల అజయ్ పటేల్ ని ఎన్నుకున్నారు. అదేవిధంగా టూర్ ఇన్చార్జి గా రామ్మూర్తి ని , మార్నింగ్ క్రికెటర్ వీడియో గ్రాఫర్ గా రాజ్ నారాయన్ ను ఎన్నుకొన్నారు. నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థుల లక్ష్యాలను చేరుకోవాలి

**-అలరించిన వీడ్కోలు సమావేశం**

మంథని రూరల్ ప్రభాతవార్త ;



విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకునే విధంగా కష్టపడి చదువుకోవాలని మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి లక్ష్మీ అన్నారు. బుధవారంమండలంలోని గుంజపడుగు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా మంథని మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు ప్రగతికి తొలి మెట్టు పదవ తరగతి పరీక్షలు కాబట్టి ఏకాగ్రతతో ఎలాంటి ఒత్తిడి లేకుండా ఈ పరీక్షలలో ప్రతిభ చాటాలని కోరారు.క్రమశిక్షణ విద్యార్థి జీవన విధానానికి దిక్సూచి పని చేస్తుందని క్రమశిక్షణ తో భవిష్యత్ లో మంచి విజయాలు సాధించాలని కోరారు. వేంపాడు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన కొండల్ రెడ్డి అనే ఉపాధ్యాయున్ని సన్మానించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈకార్యక్రమానికి అతిథి లుగా ముత్తారం మండల విద్యాధికారి హరిప్రసాద్,గ్రామ ఉపసర్పంచ్ లక్ష్మి సదానందం,ఉపాధ్యాయులు సురేష్,రవి,సంగీత,భూమయ్య, స్వామి, రవీందర్,నరేందర్, సతీష్ రెడ్డి, సమ్మయ్యతో పాటు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు

## పశువులకు గాలికుంటు టీకాల పంపిణీ



**ముత్తారం, ప్రభాతవార్త:** పశుసంపద ఆరోగ్యం కోసం ముత్తారం మండలం హరిపురంలో వెటర్నరీ డాక్టర్ కళ్యాణి ఆధ్వర్యంలో గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ మెంగని సమత తిరుపతి హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పశువుల మరణాలను నివారించేందుకు, నాణ్యమైన పాలు ఉత్పత్తి చేసేందుకు టీకాలు అవసరమని తెలిపారు. గ్రామంలోని పాడి పశువులకు రక్షణ కల్పించే ఉద్దేశంతో ఈ ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు, రైతులందరూ తమ పశువులకు టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సారయ్య, రైతులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ను పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలం కేసనపల్లి సర్పంచ్ పేగుడ తిరుమల కుమార్ తల్లి చేగొండ లస్సమ్మ ఇటీవల జాఫర్ఖాన్పేట గ్రామంలో మరణించగా, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, ముత్తారం మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం వారి నివాసానికి వెళ్లి బుధవారం పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఆయన, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట పలువురు నాయకులున్నారు.



# గుల్ల కోటలో కిచెన్ షెడ్స్ ప్రారంభించిన మంత్రి అడ్లూరి



ఎండపల్లి ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో బుధవారం రోజున గుల్లకోట గ్రామ పాఠశాల కిచెన్ షెడ్, ప్రారంభోత్సవానికి వచ్చిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమారు కు పాఠశాల విద్యార్థులు ఘన స్వాగతం పలికారు, అనంతరం మాట్లాడుతూ ఎండపల్లి మండలం గుల్ల కోట గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ. 10 లక్షలతో నూతనంగా నిర్మించిన కిచెన్ షెడ్స్ ను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యార్థులను ఉద్దేశించి, సమాజంలో చదువును మించిన ఆస్తి లేదని మంత్రి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న అనేక మంది గొప్ప వ్యక్తులు అయ్యారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో విద్యకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని మంత్రి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం లోపు పాఠశాలల్లో పనులు పూర్తి చేసి విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గుల్లకోట గ్రామంలో రోడ్లు ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొల్లపల్లి మల్లేష్ గౌడ్, ఉప సర్పంచ్ అరిగేల జయవ్వ రవి గౌడ్, గ్రామ అధ్యక్షులు బిసగోని సత్యం గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, కార్యకర్తలు మరియు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసి కుటుంబ సభ్యులకు పరామర్శ



**గొల్లపల్లి, ప్రభాతవార్త :** గొల్లపల్లి మండలంలోని మల్లన్నపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి గొస్కుల రాజన్న తల్లి నర్సవ్వ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనో ధైర్యం కల్పించారు. నర్సవ్వ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన బ్రహ్మోత్సవాలు

ధర్మపురి,ప్రభాతవార్త:

ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిసాయి. ఫిబ్రవరి 27న ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు చివరి రోజు బుధవారం శ్రీ ఉగ్ర నరసింహస్వామి ఏకాంతోత్సవ కార్యక్రమంతో ఉత్సవాలు ముగిసాయి. దేవస్థానం అధికారులు, పాలకవర్గం సభ్యులు భక్తుల సౌకర్యం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీస్ అధికారులు,సిబ్బంది బందోబస్తు కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక వర్తక,వ్యాపారులు,ఇతర దాతల సహకారంతో బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.క్షేత్రంలో 13 రోజుల పాటు నిర్వహించిన బ్రహ్మోత్సవాలలో వేలాదిమంది భక్తులు పాల్గొని,కార్యక్రమాలను విజయవంతం చేశారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### -రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జూలపల్లి,ప్రభాతవార్త:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు.పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామంలోని రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా సర్పంచులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా జూలపల్లి మండలంలోని 13 గ్రామాల సర్పంచులు పాల్గొనడం జరిగింది.




## డిజిటల్ లావాదేవీల్లో జాగ్రత్తలు తప్పనిసరి

### -బ్యాంక్ అధికారులు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



డిజిటల్ లావాదేవీలు నిర్వహించే సమయంలో ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని బ్యాంకు అధికారులు సూచించారు.ఆర్బీఐ మార్గదర్శకాల మేరకు మార్చి 9 నుంచి 15 వరకు నిర్వహిస్తున్న డిజిటల్ పేమెంట్ అవేర్నెస్ వీక్ సందర్భంగా బుధవారం సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో డిజిటల్ సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా ఓటీపీ నంబర్లు, బ్యాంకు ఖాతా వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు చెప్పకూడదని సూచించారు. అలాగే మొబైల్ ఫోన్లకు వచ్చే తెలియని లింకులను ఓపెన్ చేయకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ బాలనాగు, చీఫ్ మేనేజర్ విజయ్ సింగ్, బ్రాంచ్ మేనేజర్ పి. అశోక్ కుమార్, సుద్దాల ఉపసర్పంచ్ వెంకటేష్,బ్యాంకు ఖాతాదారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి మా ప్రధాన లక్ష్యం

### ఎక్లాస్పూర్ సర్పంచ్ బొడ్డు రజిత శ్రీనివాస్

**మంథని రూరల్ ప్రభాతవార్త ;** గ్రామాన్ని అభివృద్ధి చేయడమే మా ప్రధాన లక్ష ్యం అని ఎక్లాస్ పూర్ గ్రామ సర్పంచ్ బొడ్డు రజిత శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలం లోని ఎక్లాస్పూర్ గ్రామపంచాయతీ లోని రెండవ వార్డులో నీటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుని నూతన సింగల్ ఫేస్ మోటార్ వేసి నీటి సమస్యలు తీర్చారు. గ్రామంలో ఏ వార్డులో ఎవ్వరికి నీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళికలు చేపట్టి నీటి సమస్యలపై సర్పంచ్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రజిత శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల సేవ చేసేందుకే తాము ఉన్నామని ఎక్కడ ఎవరికి ఇబ్బంది కలగకుండా గ్రామంలో ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుని ముందుకు సాగుతామని అన్నారు అనంతరం రెండవ వార్డ్ సభ్యురాలు తగరం రాణి మాట్లాడుతూ తమ వార్డులో నీటి ఎద్దడి ఉన్నదని చెప్పగానే వెంటనే సింగిల్ ఫేస్ మోటర్ వేసిన సర్పంచ్ రజిత శ్రీనివాస్ లకు సహకరించిన ఉప సర్పంచ్ పర్వతాలు యాదవ్, వార్డు సభ్యులు బండి లావణ్య శంకర్, గువ్వల రాజు, రాదండి దేవమ్మ రాజనర్సి, పంచిక దేవేందర్, గుడిమల్ల తిరుపతి, జంజర్ల శశికళ ప్రభు, బర్ల రజిత సురేందర్ ,గంట ప్రశాంత్ కార్యదర్శి ప్రేమలత లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మంథని లక్ష్మణ్ గ్రామస్తులు బూడిద లింగయ్య, బూడిద మల్లయ్య, ఖమ్మంపల్లి గట్టయ్య, చెన్నూరి కనుకయ్య, బానయ్య, గట్టయ్య , మంథని కనకయ్య ,రమేష్ ,నిఖిల్ తో పాటు పలువురు పాల్గొన్నారు



# ధర్మపురి వార్త

## పార్టీ నేతల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

ఎండపల్లి ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో బుధవారం రోజున మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,ఎండపల్లి మండలంలోని పాతా గూడూరు అలాగే చర్లపల్లి లో వివిధ కారణాలతో చనిపోయిన బీ ఆర్ఎస్ పార్టీ నాయకుల, వారి ఇంటి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యుల ను పరామర్శించడం జరిగింది. పాత గూడూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సుంకిసాల హనుమంతరావు, వారి సతీమణి వసంత, అలాగే చర్లపల్లి గ్రామానికి చెందిన మాదాసు తిరుపతి కుమారుడు అక్షయ్ కుమార్ ఇటీవల మృతి చెందగా కుటుంబాలను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండపల్లి మండల అధ్యక్షుడు సింహాచలం జగన్, ఏలేటి కృష్ణారెడ్డి, గాజుల మల్లేశం, మెతుకు స్వామి, మహమ్మద్ రియాజ్, పడితం వెంకటేష్, ఉప్పు రాజయ్య, శేరే శ్రావణ్, ఆరెల్లి బాబు, రాజు బట్టు రామస్వామి, రాజ్ కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ పాఠశాలల్లో అడ్మిషన్ల కోసం ఈ నెల 13 న ఎంపిక

ధర్మపురి,ప్రభాతవార్త:

రాష్ట్రంలోని వివిధ స్పోర్ట్స్ పాఠశాలల్లో 4 వ తరగతి అడ్మిషన్ల కోసం ఈ నెల 13న ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో 9 క్రీడాంశాలలో మండల స్థాయి ఎంపిక చేయడం జరుగుతుందని స్థానిక విద్యాధికారిణి సీతాలక్షి ్మ బుధవారం తెలిపారు. ఉదయం 8.30 గం.నుండి సెలక్షన్స్ నిర్వహించడం జరుగుతుందని, ఇందులో పాల్గొనే విద్యార్థులు సెప్టెంబర్ 1, 2017 నుండి ఆగస్టు 31, 2018 మధ్యన జన్మించి ఉన్నవారు మాత్రమే అర్హులని ఆమె పేర్కొన్నారు. ఆన్లైన్ అప్లికేషన్ ఫామ్ తో పాటు, ఆధార్ కార్డ్, స్టడీ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రం, 3 వ తరగతి ప్రోగ్రెస్ కార్డ్ వెంట తీసుకొని రావాల్సి ఉంటుందని ఎంఈఓ తెలిపారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

గొల్లపల్లి , ప్రభాతవార్త:



గొల్లపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న 100 మంది విద్యార్థులకు బుధవారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులను కోమల్ల జలందర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్ణయించుకొని పట్టుదలతో చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవి, జీ స్కిల్స్ యజమాని ముంజంపల్లి రమేష్, వార్డ్ సభ్యులు సంగెం కళ్యాణ్ కుమార్, ఐతరవేని మధు, ఐతరవేని వెంకటేష్, కత్తెర్ల హరీష్, ఒర్సు శేషి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

- విషయ పరిజ్ఞానంపై పట్టు సాధించాలి
- భవిష్యత్తు ఏఐ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ దే
- రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- మంథని జేఎన్టీయూలో 14వ వార్షికోత్సవం

రామగిరి ప్రభాతవార్త:

విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకొని.. విషయ పరిజ్ఞానంపై పట్టు సాధించే దిశగా ముందుకు సాగాలని తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం పన్నూరు మంథని జేఎన్టీయూహెచ్ 14వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు హాజరై అకడమిక్ బ్లాక్ 2లో నూతన ఆడిటోరియంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఏఐపై కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు అవగాహన పెంచుకొని విషయ పరిజ్ఞానంపై పట్టు సాధించాలన్నారు. కళాశాల సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో జనరేటివ్ ఏఐ అండ్ డేటా సైన్సెస్ మూడు రోజులపాటు వర్క్ షాప్ నిర్వహించి విద్యార్థులకు నూతన సాంకేతికలపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో మంచి అవకాశాలు పొందవచ్చన్నారు. కళాశాల అభివృద్ధికి ప్రతిపాదనలునూతన నిర్మాణానికి ప్రతిపాదనలు, టిసిఎస్ దిగ్గజం ఒప్పందం, 93 మంది విద్యార్థుల ప్లేస్ మెంట్ అవకాశాలపై మంత్రి శ్రీధర్ బాబుకు విన్నవించారు. ముఖ్యంగా పలు అభివృద్ధి పనులను



ప్రతిపాదనలను మంత్రి ముందు ఉంచారు. ప్రిన్సిపాల్ అతిథి గృహం, స్టాఫ్ క్వార్టర్ల నూతన నిర్మాణం, నూతన పరిపాలన భవనం, పెద్ద ఆడిటోరియ భవనం, సోలార్ ఏర్పాటులాంటి అంశాలను జెఎన్ టియుహెచ్ ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, మంత్రి సానుకూలంగా స్పందించారు. మంత్రి ఆదేశాలతో ప్రఖ్యాత కంప్యూటర్ దిగ్గజ సంస్థ టిసిఎస్ గత ఏడాది ఒప్పందం ప్రకారం ప్రతి ఏటా వంద మంది విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇచ్చి ప్లేస్ మెంట్ ఇవ్వాలని కోరారు. 2025లో, 2026 మొదటి సంవత్సరం 97 మంది విద్యార్థులు ఎంపిక కావడం సంతోషంగా ఉందని, మంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. అనంతరం మంత్రి కళాశాల అభివృద్ధి కార్యక్రమాలు, ఇతర విషయాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్, పరిపాలనాధికారి సుమన్, అధ్యాపకులు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో మంట పుట్టిస్తున్న గ్యాస్ కొరత

## మూతపడే దిశలో హోటళ్లు, రెస్టారెంట్లు!

సిరిసిల్ల బ్యూరో , మార్చి 11 ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లాలో వాణిజ్య గ్యాస్ (కమర్షియల్ సిలిండర్ల) కొరత తీవ్రరూపం దాల్చుతోంది. గత కొన్ని రోజులుగా గ్యాస్ సరఫరా గణనీయంగా తగ్గడంతో జిల్లాలోని హోటళ్లు, రెస్టారెంట్లు మరియు టిఫిన్ సెంటర్లు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. సరఫరా లేక స్టాక్ అయిపోవడంతో ఇప్పటికే కొన్ని చిన్నపాటి హోటళ్లు తలుపులు మూయడానికి సిద్ధంగా ఉండగా , మరికొన్ని మూతపడే దిశగా ఉన్నాయి.యుద్ధ వాతావరణం మరియు అంతర్జాతీయ పరిణామాల కారణంగా గ్యాస్ ఉత్పత్తి మరియు సరఫరా వ్యవస్థలో తలెత్తిన ఆటంకాలే ఈ కొరతకు ప్రధాన కారణమని తెలుస్తోంది. ప్రధాన కంపెనీల నుండి రావాల్సిన లోడ్లు సకాలంలో జిల్లాకు చేరుకోకపోవడంతో ఏజెన్సీల వద్ద సిలిండర్ల నిల్వలు నిండుకున్నాయి. దీని ప్రభావం నేరుగా స్థానిక ఆహార రంగంపై పడింది.వ్యాపారం సాగించలేక హోటల్ నిర్వాహకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖిఖిఒకవైపు నిత్యావసర ధరలు పెరిగాయి, మరోవైపు గ్యాస్ దొరకడం లేదు. బ్లాక్ మార్కెట్‌లో భారీ ధరలు పెట్టి కొనలేకపోతున్నాం, గ్యాస్ లేకపోతే వంటలు ఎలా చేయాలి?ఖిఖి అని వారు వాపోతున్నారు. ఆర్డర్లు ఉన్నా సరఫరా లేక కస్టమర్లను వెనక్కి పంపాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు.ఈ కొరత ఇలాగే కొనసాగితే హోటల్ రంగంపై ఆధారపడిన వేలాది మంది కార్మికుల ఉపాధి ప్రమాదంలో పడే అవకాశం ఉంది. కేవలం హోటళ్లే కాకుండా, క్యాటరింగ్ సర్వీసులు మరియు చిరు వ్యాపారులు కూడా ఈ ప్రభావంతో కుదేలవుతున్నారు. వినియోగదారులకు కూడా ధరల భారం తప్పేలా లేదు.జిల్లా యంత్రాంగం మరియు సంబంధిత గ్యాస్ కంపెనీలు వెంటనే స్పందించి, యుద్ధ ప్రాతిపదికనా గ్యాస్ సరఫరా చేయాలని కోరుతున్నారు.

# జనగణన పకడ్బందీగా పూర్తి చేయాలి

- ప్రతి ప్రభుత్వ పథకానికి ఈ గణన కీలకం
- కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

జనగణన 2027 ను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జనగణన 2027 పై సెన్సెస్ ఫర్ వెల్ఫేర్ పేరిట ఈ నెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జిల్లా సమీకృత కార్యాలయం సముదాయంలో చార్జ్ ఆఫీసర్లు, అదనపు చార్జ్ ఆఫీసర్లుకు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూసెన్సెస్ చట్టం 1948 రాజ్యాంగ ప్రకారం ప్రభుత్వం జన గణన చేపడుతుందని తెలిపారు. చార్జ్ ఆఫీసర్లుగా మున్సిపాలిటీలో కమిషనర్లు, మండలాల్లో తహసీల్దార్లు, అదనపు చార్జ్ ఆఫీసర్లుగా ఎంపీడీవోలు, మున్సిపాలిటీల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు ఉంటారని వెల్లడించారు. ఎన్యూమరేషన్ బ్లాక్ లో దాదాపు 700 నుంచి 800 మంది ప్రజలు ఉంటారని తెలిపారు. ఎన్యూమరేటర్, సూపర్ వైజర్లుగా ఉపాధ్యాయులను నియమించాలని సూచించారు. ఐదుగురు ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్ ఉంటారని తెలిపారు. ప్రతి మండలానికి ఒక టెక్నికల్ సహాయకులు ఉంటారని కలెక్టర్ పేర్కొన్నారు.రాష్ట్రంలో డిజిటల్ విధానంలో జరిగే మొదటి జనగణనని వెల్లడించారు. మొట్ట మొదటి స్వీయ జనగణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) అని వివరించారు. ఈ విధానంలో ప్రజలే తమ వివరాలు పోర్టల్ ద్వారా నమోదు చేసుకునే సదుపాయం ఉందని తెలిపారు.జిల్లా ప్రధాన గణన అధికారిగా కలెక్టర్, జిల్లా అదనపు గణన అధికారిగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా గణన అధికారిగా శ్రీనివాసాచారి ఉంటారని తెలిపారు. మొదటి దశలో మే 11 వ తేదీ నుంచి జూన్ 09 వ తేదీ వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ ఫిబ్రవరి 2027 లో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని తెలిపారు. ప్రభుత్వ పథకాలను రూపకల్పనకు, వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు జనగణన చాలా ఉపయోగపడుతుందని తెలిపారు.జనగణనలో పాల్గొని అధికారులు బాధ్యతా యుతంగా విధులను నిర్వహించాలన్నారు.డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్ నుంచి స్టాటిస్టికల్ ఇన్వెస్టిగేటర్స్ శ్రేయ, సుమిత్ర హాజరై శిక్షణ ఇచ్చారు.ఈ శిక్షణలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్పుద్దిన్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదలకు వరం

## కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



బిఆర్ఎస్ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదలకు వరం అని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మెట్‌పల్లి పట్టణ,మండలానికి చెందిన కళ్యాణ లక్షి ్మ,షాది ముబారక్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బుధవారం పంపిణీ చేశారు.ఇందులో భాగంగా రూ.65,07,540/ల విలువగల 65 కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు.ముఖ్యంగా కళ్యాణ లక్ష్మి,షాదిముబారక్ పథకాల ద్వారా ఆడపిల్లల వివాహ సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గి,పేద కుటుంబాలకు పెద్ద సహాయంగా నిలుస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తానని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఎంపిడివో సురేష్,ఆర్ఐ ఉమేష్,నాయకులు మారు సాయిరెడ్డి,ఎనగందుల శ్రీనివాస్,ఆత్మకూర్ సర్పంచ్, ఉప సర్పంచ్ లు చిట్యాల రాజార్నా,కసాడి తిరుపతి,కౌన్సిలర్ లు మాసుల ప్రవీణ్,ఎన్నగదుల శ్రీనివాస్,బిఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో ఘనంగా ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:




పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని బుధవారం రోజున జగిత్యాల జిల్లా ఎంఐఎం పార్టీ అధ్యక్షులు లియాకత్ అలీ మోసిన్ తన స్వగృహంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్హాజరై,ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దాతృత్వానికి, మత సామరస్యానికి ప్రతీక అని కొనియాడారు.అందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకుంటూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకలో భాగంగా నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లను ఎంఐఎం జిల్లా అధ్యక్షులు లియాకత్ అలీ మోసిన్,శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ వైస్ చైర్మన్ మన్సూర్,అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,పలువురు కౌన్సిలర్లు, సీనియర్ పాత్రికేయులు, మైనార్టీ నాయకులు పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రెండు,మూడు రోజుల్లో పనులు ప్రారంభం

**తంగళ్ళపల్లి ప్రభాతవార్త..**

కాళేశ్వరం 11వ ప్యాకేజీ పరిధిలోని ఎల్4,ఎల్ 6 కాల్వ పెండింగ్ పనులను పూర్తి చేయాలని హైదరాబాద్ లో తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ నాయకులు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ను కలిశారు.ఈ మేరకు సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి ఆదేశాలతో డిప్యూటీ సీఎం ను కలిసి వినతి పత్రం అందజేసినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా ఆర్థిక శాఖ అనుమతులు వచ్చాయని రెండు,మూడు రోజుల్లో కాల్వ పెండింగ్ పనులను ప్రారంభించనున్నట్లు భట్టి హామీ ఇచ్చారని తెలిపారు.అనంతరం ఇల్లంతకుంట,తంగళ్లపల్లి మండల రైతుల పక్షాన డిప్యూటీ సీఎంకు కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.భట్టినీ కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మానకొండూరు నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకన్న,ఏఎంసీ డైరెక్టర్లు బాలు, పొన్నాల పర్శరాములు,కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు మల్లేశమ్ యాదవ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు..



## అప్పుల బాధ తాళలేక నేతన్న ఆత్మహత్య

**రామన్నపేట, మార్చి 11 ప్రభాతవార్త**



అప్పుల బాధ భరించలేక ఓ నేతన్న ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఎస్సై డి. నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన మిర్యాల బాలరాజు(39) చేనేత వృత్తిని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నారు. గత ఐదు సంవత్సరాల క్రితం భువనగిరిలోని ఫైవ్ స్టార్ అనే ప్రైవేట్ ఫైనాన్స్లోమూడు లక్షల 50 వేల రూపాయలు అప్పుగా తీసుకున్నాడు. క్రమం తప్పకుండా ఈ.ఎం.ఐ పద్ధతిలో చెల్లిస్తుండగా గత రెండు నెలల నుండి నేత పని సరిగా నడవకపోవడంతో ఈ.ఎం.ఐకట్టడంలో జాప్యం జరగడంతో మనస్థాపానికి గురైన బాలరాజు మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని భార్య అంజలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## గుర్తుతెలియని వ్యక్తులు ఈత చెట్లకు నిప్పు.

**. ఆత్మకూర్ ఎం మార్చి 11 ప్రభాతవార్త.**



మండలంలో పల్లెర్ల గ్రామంలో గ్రామ గీత కార్మిక సంఘానికి చెందిన ఐదేకరాల భూమిలో సుమారు 600 ఈత చెట్లు పెట్టగా గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతోపూర్తిగా కాలిపోవడంతో స్పందించిన ఎక్సైజ్ సీఐ హనుమంతు పరిశీలించడం జరిగింది బుధవారం నాడు మండలంలో పల్లెర్ల గ్రామంలో ప్రభుత్వం కేటాయించిన ఈత చెట్లు పెంచుకోవడానికి గీత కార్మికులను బలోపేతం చేయడానికి ప్రభుత్వాలు కేటాయిస్తే గుర్తుతెలియని వ్యక్తులు తగలబెట్టారని పూర్తిగా ధ్వంసం అయిపోయింది అని గౌడ సంఘం కార్మికులు ఆయన వ్యక్తం చేశారు వెంటనే స్పందించిన ఎక్సైజ్ అధికారులు దానికి కారకులు వెంటనే పట్టుకొని అరెస్టు చేస్తామని హామీ ఇచ్చారు

## నూతన వదూవరులను ఆశీర్వదించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్

**మార్చి 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:హన్మకొండకు చెందిన డాక్టర్ బుద్దె అన్నాదేవి సురేందర్ దంపతుల కుమారుడు ధీరజ్ వివాహం మాచర్ల రాణి ప్రభాకర్ ల కూతురు ప్రతిమ తో జరిగింది. ఈ వివాహనికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్ధన్న పేట మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, దూపటి కిరణ్ కుమార్ గౌడ్, గండు మనోజ్ కుమార్ గౌడ్, మార్క రమేష్ గౌడ్, నారగోని సదానందం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు, పరీక్షా సామగ్రి పంపిణీ

**తిరుమలగిరి మార్చి 11 ప్రభాత వార్త.**



తిరుమలగిరి మండలం అనంతారం గ్రామంలోని టి.జి మోడల్ స్కూల్, అనంతారం లో బుధవారం నాడు పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లను పంపిణీ చేశారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సహకారంతో విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన పెన్లు, పెన్సిల్లు, ఎగ్జామ్ ప్యాడ్లు, స్కేల్స్ ను అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పి. సంజీవ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలను ధైర్యంగా రాయాలని, సమయాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ శాంతయ్యపాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన కార్యక్రమం.

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**



తంగళ్ళపల్లి మండలం తాడూర్ గ్రామంలోని రైతు వేదికలో అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ ఆధ్వర్యంలో భూసార ఫలితాల ఆధారంగా రసాయన ఎరువుల వినియోగం,ఆయిల్ ఫామ్,ప్రకృతి వ్యవసాయం,కూరగాయల సాగు మీద రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో రైతులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏడిఏ ప్రదీప్,మండల వ్యవసాయ అధికారి సంజీవ్,ఏఈఓ ,ప్రజాప్రతినిధులు,క్లస్టర్ రైతులు తదితరులు పాల్గొన్నారు..

## పదవి స్వీకార మహోత్సవములో పాల్గొనాలి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్ సి సెల్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్ట బోతున్న నియోజకవర్గ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ మహోత్సవ వ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు.గురువారం మధ్యాహ్నం 1:00 గంలకు హైదరాబాద్ గన్ పార్క్ నుండి గాంధీ భవన్ వరకు నిర్వహించనున్న ర్యాలీతో పాటు గాంధీభవన్ లోచేపట్ట బోయే పదవీ స్వీకార ఉత్సవములో మండల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు.

## పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తాం.

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**




తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాలిక కార్యక్రమంలో భాగంగా వాటర్ ట్యాంక్ శుద్ధికరణ,పాత బోరుల మూసివేత కార్యక్రమం గ్రామ సర్పంచ్ సర్పంచ్ మోర లక్ష్మీ మ్రరాజం, ఉపసర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు.ప్రజల ఆరోగ్యం శుభ్రత పై ఆధారపడి ఉంటుందని గ్రామస్తులు దీనికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోర లక్ష్మీ మ్రరాజం, ఉప సర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి,వార్డు సభ్యులు జిందం సంతోష్,గజ భీంకార్ శంకర్,సద్ద రోజ, ఎగుమామిడి సరిత రెడ్డి,అడ్డగట్ల స్రవంతి,గుంజే మల్లేశ్వరి,సెక్రటరీ సమీర్,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## నేడే ఫాతిమా మాత మహోత్సవాలు

**కాజిపేట్ మండల్ మార్చి11(ప్రభాతవార్త)**



ఫాతిమా మహోత్సవాలు వరంగల్లు పీఠం(12 జిల్లాల విశ్వాసుల తిరునాళ్ళు) పాల్గొని,నవదిన,జపములు,మార్చి 3 నుండి 11, 2026 వరకు,మహోత్సవ పూజా ప్రార్థనలు మార్చి 11,12,13 2026 బుధ,గురు,శుక్ర వారాలలో ఫాతిమా బృహద్దేవాలయం, ఫాతిమానగర్, హనుమకొండ జిల్లా, తెలంగారాష్ట్రం,కాజీపేటలోని చారిత్రాత్మక ఫాతిమా మాతా దేవాలయం, తెలంగాణలోని అతిపెద్ద ప్రసిద్ధ కాథలిక్ చర్చిలలో ఒకటి.1952లో స్థాపించబడిన ఈ చర్చి, ప్రతి సంవత్సరం మే 13న ఘనంగా ఫాతిమా మాత పండుగను నిర్వహిస్తుంది. 9 రోజుల పాటు నొవెనా ప్రార్థనలు, ఊరేగింపులు ప్రత్యేక బలులతో పండుగ వాతావరణం నెలకొంటుంది.బిషప్ బెరెట్టా ద్వారా 1952లో స్థాపించబడిన ఈ చర్చి, దాదాపు 80 ఏళ్ల చరిత్రను కలిగి ఉంది.ములుగు ప్రాంతం నుండి తెచ్చిన ప్రత్యేరాళ్లతో,అత్యద్భుతమైన శైలిలో ఈ చర్చి నిర్మించబడింది.1962 మార్చి 13న దీనిని ప్రతిష్ఠించారు.పండుగ ప్రతి సంవత్సరం మే 13న ఫాతిమా మాత పండుగనుజరుపుకుంటారు, ఇది ప్రపంచవ్యాప్తంగా లూసియా, జసింత, ఫ్రాన్సిస్కోలకు మాత దర్శనం ఇచ్చిన జ్ఞాపకార్థం జరుగుతుంది. వేలాదిమంది భక్తులు, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం నుండి, ఈ పండుగ సమయాల్లో ప్రతి ఆదివారం ప్రార్థనల కోసం తరలివస్తారు. హన్మకొండ కాజీపేట ప్రధాన రహదారిపై, ఫాతిమానగర్లో ఉంది. పండుగ రోజుల్లో ప్రత్యేక మాస్, ప్రార్థనలు, ఫాతిమా మాత విగ్రహ ఊరేగింపులు ప్రధాన పూర్వ వీధుల్లో ఆకర్షణగా నిలుస్తాయి. విద్యుత్ దీపాలతో అత్యంత సుందరంగా కనిపిస్తున్న ఈ చర్చ్ వరంగల్ నగరంలోని కాజీపేట ఫాతిమా ఫాతిమా మాత మందిరం. తెలంగాణ లోని వరంగల్ ఖమ్మం జిల్లాలో ఈ మందిరం అత్యంత ఎత్తైనది. చర్చి నిర్మాణం ఈ మందిరంలో ఏసుక్రీస్తు శిలువపై వేలాడుతున్న దృశ్యం అందర్నీ ఆకట్టుకుంటుంది. అత్యంత నైపుణ్యంతో నిర్మించిన ఈ చర్చి అణువణువు ఆకర్షణగా నిలుస్తుంది. ఈ మందిరంలో ఒకేసారి 500 మంది వరకు భక్తులు కూర్చుని ప్రేయర్ చేయడానికి అణువుగా నిర్మాణం జరిగింది. ఫాతిమా మాత ప్రార్థనలతో కోరికలు తీరుతాయని ప్రజల నమ్మకమని చెప్పారు.ఈ దేవాలయంలో నిత్యం ప్రార్థనలు జరుగుతాయి. ఫాతిమా మాత కథోలిక్ దేవాలయంలో ఫ్రెండ్స్ ఫ్యామిలీలు గ్రూపుగా వచ్చి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తారు. కాజీపేట ఫాతిమా మాత దేవాలయం ప్రత్యేక ఆకర్షణగా నిలవడం ఈ చర్చి ప్రత్యేకత.